## సెమీస్‌కు యువ భారత్

సూపర్ సిక్స్ మ్యాచ్‌లో పాక్‌పై జయభేరి



7


# మానేరు జనత ®

తెలుగు దినపత్రిక  ఇది జనం గొంతుక

2.2.2026 సోమవారం Monday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 284 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar



సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ప్రోత్సాహకులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్






# యువశక్తి.. వికసిత్ స్ఫూర్తి

## సుంకాలకు జంకం..ఆత్మనిర్భర శంఖం

- ట్రంప్ దెబ్బతో కుదేలైన రంగాలకు చేయూత
- 'కస్టమ్స్' తగ్గింపు.. ఎగుమతులు పెంచే వ్యూహాలు
- దేశంలో మరిన్ని మెగా టెక్స్‌టైల్ పార్కులు
- రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్లు.. ఏపీకి ఒకటి
- 2047 వరకూ డేటా సెంటర్లకు ట్యాక్స్ హాలిడే
- మూలధన వ్యయం లక్ష కోట్లు పెంపు
- నిర్మాణ, తయారీ రంగాలకు మరింత ప్రోత్సాహం
- సెమీ కండక్టర్ పరిశ్రమకు 40 వేల కోట్లు
- 2 లక్షల కోట్ల మేర తగ్గిన పన్ను వసూళ్లు
- పలు పథకాలకు కేటాయింపుల్లో కోతలు
- 9వసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మల
- ఎస్టీటీ దెబ్బ.. సెన్సెక్స్ 1,546 పాయింట్లు పతనం

వివరాలు 4లో..

## బడ్జెట్ వ్యయం 53,47,315 కోట్లు

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.53.47 లక్షల కోట్ల బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఇందులో మూలధన వ్యయానికే రూ.12.21 లక్షల కోట్లను కేటాయించారు. గత ఏడాదితో పోలిస్తే 8 శాతం అంటే.. దాదాపు లక్ష కోట్లను పెంచారు! భారత్ సహా ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య చిప్‌ల కొరత! దాని పరిష్కారానికి గతంలో ఏర్పాటు చేసిన ఇండియా సెమీకండక్టర్ మిషన్‌ను విస్తరించారు. - జనతా న్యూస్



## సంస్కరణల రైలుకు చోదక శక్తి బడ్జెట్

### 140 కోట్ల భారతీయుల ఆకాంక్షలకు ప్రతిబింబం

- దేశ ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది
- వికసిత్ భారత్ నిర్మాణానికి ఊతం
- బడ్జెట్ ప్రధాని మోడీ ప్రశంసలు

.. వివరాలు 4లో



## వాస్తవాలను విస్మరించారు

- నిరుద్యోగం, రైతుల కష్టాలను ప్రభుత్వం విస్మరించిందని రాహుల్ ఆరోపణ
- ఇది కేవలం 5 శాతం మంది ప్రజల కోసమేనని విమర్శ
- మధ్యతరగతి, రైతులు, కార్మికులకు తీవ్ర నిరాశే మిగిలిందని వ్యాఖ్య

.. వివరాలు 4లో



## తెలంగాణ ఏం తప్పు చేసింది?

### బడ్జెట్ కేటాయింపుల్లో అన్ని విధాలా రాష్ట్రానికి తీరని అన్యాయం

- ప్రధాని మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎంపీలు ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం శూన్యం
- తెలంగాణ రైజింగ్ ప్రతిపాదనలను అసలు పట్టించుకోలేదు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



3

## ఇది సంస్కరణల ఎక్స్‌ప్రెస్!

కేంద్ర బడ్జెట్‌తో తెలంగాణకూ లబ్ధి: కిషన్‌రెడ్డి

# మీకు తెలిసే టెలిఫోన్ ట్యాపింగ్ జరిగిందా?

## మావోయిస్టుల పేరిట ఫోన్లను ట్యాపింగ్ చేయించారా?

- ఎన్నికల్లో గెలుపునకు ఆయుధంగా మార్చుకున్నారా?
- రిటైరైన అధికారులను ఎందుకు కొనసాగించారు?
- వ్యాపారుల్ని బెదిరించడం వల్లే ఎన్నికల బాండ్లు వచ్చాయా?
- 'ఎమ్మెల్యేల కొనుగోలు' ఆడియోలు మీకెలా వచ్చాయి?
- మాజీ సీఎం కేసీఆర్‌పై సిట్ అధికారుల ప్రశ్నల వర్షం
- నందినగర్‌లోని ఇంట్లో నాలుగున్నర గంటలు విచారణ
- అవసరమైతే మరోసారి విచారిస్తామని సమాచారం!
- ఆ సమయంలో ఇంట్లోనే కేటీఆర్.. లాయర్లకు అనుమతి నో
- విచారణ అనంతరం సిట్ చీఫ్‌ను కలిసిన దర్యాప్తు బృందం



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన అనధికార, అక్రమ టెలిఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సిట్ అధికారులు ఆదివారం విచారించారు. నందినగర్‌లోని ఆయన నివాసంలో నాలుగున్నర గంటలకుపైగా ఈ విచారణ కొనసాగింది.

## సిట్ అంటే సీఎం రేవంత్ ఇన్‌స్ట్రక్షన్స్ టీమ్

కేసీఆర్‌కు నోటీసులు కక్షసాధింపు: హరీశ్ రావు

2

## సోనియా, రాహుల్‌లను ఈడీ పిలిస్తే ధర్నాలు చేయలేదా?

మేం ఏ తప్పూ చేయలేదని అర్థమై ఉంటుంది: కేటీఆర్



## ఎస్ఎల్‌బీసీ తవ్వకాల్లో జాప్యాన్ని సహించం

- కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణకు డిజైన్లు సిద్ధం చేయాలి
- అధికారులకు నీటిపారుదల మంత్రి ఉత్తమ్ ఆదేశాలు

.. వివరాలు 2లో



## సౌమ్య కుటుంబానికి రూ.కోటి పరిహారం

- ఆమె తమ్ముడికి ప్రభుత్వ ఉద్యోగం..
- ఎక్సైజ్ కానిస్టేబుల్‌కు మంత్రి జూపల్లి నివాళి
- మోస్రాలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

.. వివరాలు 2లో

# ఎస్ఎల్‌బీసీ తవ్వకాల్లో జాప్యాన్ని సహించం

## కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణకు డిజైన్లు సిద్ధం చేయాలి

## అధికారులకు నీటిపారుదల మంత్రి ఉత్తమ్ ఆదేశాలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 1 :** శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం నిర్మాణ పనుల పునరుద్ధరణలో జాప్యాన్ని ఉపేక్షించబోమని నీటిపారుదల మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి హెచ్చరించారు. రక్షణ నియమావళిని పాటిస్తూ తక్షణమే యంత్రాలు, సిబ్బందిని రంగంలో దింపి రోజుకు 24 గంటల పాటు 3 షిఫ్టుల్లో నిరంతరం పనులు కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల పునరుద్ధరణపై ఆదివారం ఇక్కడ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. నిర్దేశిత గడువులోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రాజెక్టు పనుల నిర్వహణకు చీఫ్ ఇంజనీర్(సీఈ)ను నియమించి అతడి పర్యవేక్షణ కింద ఎస్ఎల్‌బీసీ డివిజన్ పేరుతో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. పనుల పర్యవేక్షణకు స్వతంత్ర కన్సల్టెంట్‌ను నియమించాలని కోరారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ డిజైన్ల తయారీని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఫిబ్రవరి 16 తర్వాత ఎన్‌డీఎస్ఏ నిపుణుల కమిటీతో సమావేశం నిర్వహించనున్నామని, ఇందుకోసం పునరుద్ధరణ ప్రణాళికతో ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు.

# ఎవరిపై కక్షసాధింపు లేదు : మంత్రి పొన్నం

**మహబూబాబాద్, ఫిబ్రవరి 1 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరిపై కక్ష పూరితంగా వ్యవహరించడం లేదని, చట్టం ముందు అంతా సమానమేనని బీసీ సంక్షేమ, రవాణా శాఖమంత్రి, కాంగ్రెస్ పార్టీ మునిసిపల్ ఎన్నికల మానుకోట పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొన్నం ప్రభాకర్ అన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చట్టానికి ఎవరు అతీతులు కాదని, తనపని తాను చేసుకుపోతుందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై బీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తుందని విమర్శించారు.

# సౌమ్య కుటుంబానికి రూ.కోటి పరిహారం

## ఆమె తమ్ముడికి ప్రభుత్వ ఉద్యోగం.. ఎక్సైజ్ కానిస్టేబుల్‌కు మంత్రి జూపల్లి నివాళి

### మోస్రాలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు



**నిజామాబాద్, ఫిబ్రవరి 1 :** విధి నిర్వహణలో ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య చూపిన తెగువ, నిబద్ధత స్ఫూర్తిదాయకమని ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సౌమ్య కుటుంబ సభ్యులకు రూ.కోటి పరిహారం, ఆమె తమ్ముడికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. ఆదివారం సౌమ్య మృతదేహానికి గాంధీ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అక్కడికి వెళ్లిన మంత్రి జూపల్లి.. సౌమ్యకు నివాళులర్పించారు. ఎక్సైజ్ ఉద్యోగులు ఒక రోజు వేతనం రూ.50 లక్షలను సౌమ్య కుటుంబానికి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారని జూపల్లి తెలిపారు. విధి నిర్వహణలో సౌమ్య అంకిత భావాన్ని, ధైర్య సాహసాలను కొనియాడుతూ హైదరాబాద్ సీపీ సజ్జనార్ ట్వీట్ చేశారు. కాగా, సౌమ్య అంత్యక్రియలు నిజామాబాద్ జిల్లా మోస్రా లో ఆదివారం సాయంత్రం అధికార లాంఛనాలతో జరిగాయి. మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఎక్సైజ్‌శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్‌రావు, నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎక్సైజ్ శాఖ జిల్లా ఉద్యోగులు, పోలీసు సిబ్బంది, మోస్రా గ్రామ ప్రజ లు పెద్ద సంఖ్యలో అంత్యక్రియల్లో పాల్గొన్నారు. పోచారం శ్రీనివాసరెడ్డి, సీపీ సాయి చైతన్య సౌమ్య పాడె మోశారు. తండ్రి సాయిలు సౌమ్య చితికి నిప్పంటించారు. గంజాయి స్మగ్లింగ్ జరుగుతోందనే సమాచారంతో గత నెల 23న నిజామాబాద్ శివారులో మాధవ నగర్ వద్ద ఓ కారును ఆపేందుకు పోలీసులు ప్రయత్నించగా గంజా యి ముఠా సౌమ్యపైకి కారును పోనిచ్చింది. దీంతో తీవ్ర గాయాలైన ఆమెను స్థానిక ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో సౌమ్యను గత నెల 25న హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. మృత్యువుతో పోరాడుతూ శనివారం రాత్రి ఆమె కన్నుమూసింది. మోస్రాకు చెందిన సాయిలు, చంద్రకళ కూతురు సౌమ్య డిగ్రీ పూర్తికాగానే 2024లో తొలి ప్రయత్నంలోనే ఎక్సైజ్ కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదించింది. ఆమె తల్లిదండ్రులు స్థానిక అంగట్లో సరుకులు అమ్ముతూ జీవిస్తున్నారు.

# టీకా వికటించి చిన్నారి మృతి

## కామారెడ్డి ప్రభుత్వాస్పత్రి వద్ద బంధువుల ఆందోళన

**కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 1 :** ప్రభు త్వ ఆస్పత్రిలో ఇచ్చిన టీకా వికటించి రెండున్నరేళ్ల చిన్నారి మృతి చెందింది. సిబ్బంది నిర్లక్ష్యం వల్లే తమ బిడ్డ ప్రాణాలు పోయాయని బంధువులు ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు. ఈ ఘటన కామారెడ్డిలో జరి గింది. అయ్యప్పనగర్ కాలనీకి చెందిన అర్చన, రమేశ్ దంపతుల కుమార్తె క్రితశ్రను జనవరి 25న కుక్క కరవడంతో కామారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తీసుకువెళ్లారు. వైద్యులు ఆమెకు యాంటీ రేబిస్ టీకా రెండు డోసులు ఇవ్వగా, ఆదివారం మూడో డోసు వేయించడానికి తండ్రి రమేశ్ బాలికను ఆస్పత్రికి తీసుకెళ్లారు. మధ్యాహ్నం టీకా వేయించుకుని తిరిగి ఇంటికి వెళ్తుండగా బాలిక తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణాలు విడిచింది.

# మీకు తెలిసే టెలిఫోన్ ట్యాపింగ్ జరిగిందా?

- మావోయిస్టుల పేరిట ఫోన్లను ట్యాపింగ్ చేయించారా?
- ఎన్నికల్లో గెలుపునకు ఆయుధంగా మార్చుకున్నారా?
- రిటైరైన అధికారులను ఎందుకు కొనసాగించారు?
- వ్యాపారుల్ని బెదిరించడం వల్లే ఎన్నికల బాండ్లు వచ్చాయా?
- 'ఎమ్మెల్యేల కొనుగోలు' ఆడియోలు మీకెలా వచ్చాయి?
- మాజీ సీఎం కేసీఆర్‌పై సిట్ అధికారుల ప్రశ్నల వర్షం
- నందినగర్‌లోని ఇంట్లో నాలుగున్నర గంటలు విచారణ
- అవసరమైతే మరోసారి విచారిస్తామని సమాచారం!
- ఆ సమయంలో ఇంట్లోనే కేటీఆర్.. లాయర్లకు అనుమతి నో
- విచారణ అనంతరం సిట్ చీఫ్‌ను కలిసిన దర్యాప్తు బృందం



**హైదరాబాద్, ఫిబ్రవరి 1 :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన అనధికార, అక్రమ టెలిఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సిట్ అధికారులు ఆదివారం విచారించారు. నందినగర్‌లోని ఆయన నివాసంలో నాలుగున్నర గంటలకుపైగా ఈ విచారణ కొనసాగింది. విచారణలో భాగంగా.. ప్రభుత్వ అధినేతగా మీకు తెలిసే టెలిఫోన్ ట్యాపింగ్ జరిగిందా? మావోయిస్టుల పేరిట కొన్నివేల మంది ఫోన్లను ట్యాపింగ్ చేయించారా? పదవీ విరమణ పొందిన అధికారులను కీలక బాధ్యతల్లో ఎందుకు కొనసాగించారు? పలు ఎన్నికల్లో గెలుపునకు ఫోన్ ట్యాపింగ్ మీకు ఒక ఆయుధంగా మారడం వల్లే దానిని కొనసాగించారా? ఫోన్ ట్యాపింగ్ వల్ల వచ్చిన సమాచారం ఆధారంగా బెదిరింపులకు పాల్పడటంతోనే బీఆర్ఎస్ పార్టీకి ఎలక్టోరల్ బాండ్లు పెద్ద మొత్తంలో వచ్చాయా? అంటూ సిట్ అధికారులు కేసీఆర్‌పై ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలిసింది. సిట్ విచారణ కోసం కేసీఆర్ ఆదివారం ఉదయమే ఎర్రవల్లి ఫామ్‌హౌస్ నుంచి బయలుదేరి నందినగర్‌లోని నివాసానికి చేరుకున్నారు. అయితే కేసీఆర్‌ను సిట్ విచారించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. దీంతో నందినగర్ ప్రాంతంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 3గంటలకు విచారణ ప్రారంభించిన అధికారులు.. అందుకు కొద్దిసమయం ముందుగానే అక్కడికి వచ్చారు. కేసీఆర్ నివాసంలోని రెండో అంతస్తులోని ఒక గదిలో విచారణకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకున్నారు. రెండు ట్రంక్ పెట్టెల్లో కేసుకు సంబంధించిన అత్యంత కీలకమైన ఎలక్ట్రానిక్ సాక్ష్యాధారాలను, కొన్ని రికార్డులను తీసుకుని వచ్చారు. కేసీఆర్ విచారణను ఆసాంతం.. ఆడియో, వీడియో రికార్డింగ్ చేసేలా ఏర్పాట్లు చేశారు. కేసీఆర్ కుమారుడు కేటీఆర్ ను విచారణ సమయంలో ఉండటానికి సిట్ అధికారు లు అనుమతి ఇచ్చారు. ఇంట్లో ఉన్న హరీశ్‌రావు తదితర నేతలను బయటకు పంపేశారు.

కేసీఆర్ న్యాయవాదులను అక్కడికి అనుమతించలేదు. అయితే, న్యాయవాద బృందంలోని రామచంద్రరావును మాత్రం కేటీఆర్‌తో కలిసి ఉండటానికి అనుమతించారు. విచారణ సందర్భంగా సిట్ అధికారులు ప్రధానంగా.. సీఎం ఆదేశాలు కిందిస్థాయికి ఏ విధంగా చేరుతాయనే విషయంపై ఆరా తీసినట్లు సమాచారం. అనధికార, అక్రమ ఫోన్ ట్యాపింగ్‌లో కీలకపాత్ర పో షించిన అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు, ఆయన బృందంలోని ప్రణీత్‌రావు, భుజంగరావు, తిరుపతన్న ఇచ్చిన వాంగ్మూలాలతోపాటు టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు వాంగ్మూలం ఆధారంగా కేసీఆర్‌ను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఎవరిపైనిఘా పెట్టాలనే దానిపై తమకు సీఎంవో నుంచి ఆదేశాలు వచ్చేవని రాధాకిషన్‌రావు తన వాంగ్మూలంలో పేర్కొన్న నేపథ్యంలో 'మీరు ఇలాంటి ఆదేశాలు ఇచ్చారా? రాధాకిషన్‌రావుకు మీ ఆదేశాలు ఏ విధంగా అందేవి?' అని సిట్ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. అంతేకాకుండా.. రాధాకిషన్‌రావు, ప్రభాకర్‌రావును పదవీ విరమణ తర్వాత కీలక హోదాల్లో కొనసాగించడానికి కారణమేంటని ప్రశ్నించగా.. ఆ నిర్ణయం పోలీసు ఉన్నతాధికారులు తీసుకుంటారని, తాను కాదని కేసీఆర్ బదులిచ్చినట్లు తెలిసింది. ఫోన్ ట్యాపింగ్ వల్ల వచ్చిన సమాచారం ఆధారంగా బెదిరింపులకు పాల్పడటంతోనే బీఆర్ఎస్ పార్టీకి ఎలక్టోరల్ బాండ్లు పెద్ద మొత్తంలో వచ్చాయా? అన్న ప్రశ్నకు.. ఆ విషయాలు తనకు తెలియని, పార్టీకి కోశాధికారి, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉంటారని కేసీఆర్ చెప్పినట్లు సమాచారం.

## ఆధారాలు చూపించి ప్రశ్నలు.

మావోయిస్టుల పేరిట కొన్నివేల మంది ఫోన్లను ట్యాపింగ్ చేయించారా? అంటూ సిట్ అధికారులు ప్రశ్నించగా.. అనుమతులు ఇచ్చేది తాను కాదని, ట్యాపింగ్‌కు సంబంధించి చట్టబద్ధమైన వ్యవస్థ పనిచేస్తుందని కేసీఆర్ చెప్పినట్లు, రివ్యూ కమిటీ అనుమతు లు ఇస్తుందన్న విషయం మీకూ తెలుసు కదా! అని వ్యాఖ్యానించినట్లు తెలిసింది. అనధికారికంగా, అక్రమ పద్ధతుల్లో నిఘా కొనసాగడం, ఫోన్ ట్యాపింగ్‌కు పా ల్పడటం ప్రభుత్వ అధినేతగా మీకు తెలిసే జరిగిందా? మీ అనుమతి లేకుండా ఇంత విస్తృత స్థాయిలో ఫోన్ ట్యాపింగ్‌కు అధికారులు సాహసిస్తారా? అనే ప్రశ్నలను సైతం సిట్ అధికారులు సంధించినట్లు సమాచారం. అయితే వారు ఎలాంటి ప్రశ్నలు అడిగే అవకాశాలుంటాయనే విషయంపై కేసీఆర్ సుదీర్ఘ కసరత్తు చేసిన తర్వాతే విచారణకు హాజరైనందున.. ఆయన నుంచి ఆశించిన విధంగా సమాధానాలు వచ్చే అవకాశం లేదనే చర్చ పోలీసు వర్గాల్లో సాగుతోంది. ఈ నేపథ్యంలో.. సిట్ అధికారులు పూర్తిస్థాయి సాక్ష్యాలు, డిజిటల్ ఆధారాలు, వాంగ్మూలాలను చూపించి ప్రశ్నించినట్లు తెలిసింది. ఈ ఆధారాల్లో రాజకీయనేతలు, జర్నలిస్టులు, న్యాయమూర్తులు, పారిశ్రామికవేత్తలు, సెలబ్రిటీలకు సంబంధించి ఎస్ఐబీ రూపొందించిన ప్రొఫైల్స్‌లో కొన్నింటిని కేసీఆర్‌కు చూపించినట్లు సమాచారం. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు సంతోషరావు, కేటీఆర్, హరీశ్‌రావును విచారించిన సందర్భం గా సేకరించిన కొన్ని ఆధారాలనూ కేసీఆర్ ముందు ప్రస్తావించినట్లు తెలిసింది.

## ట్యాపింగ్‌ను ఎన్నికల్లో వాడుకున్నారా?

"2018 ఎన్నికల సమయంలో ప్రారంభమైన అనధికార ఫోన్ ట్యాపింగ్ మీకు ఒక ఆయుధంగా మారడం వల్లే ఆ తర్వాత కూడా దీనిని కొనసాగించారా? రిటైరయిన అధికారులను పదవుల్లో ఇందుకే కొనసాగించారా? పార్లమెంట్ ఎన్నికలు, మునుగోడు, హుజూరాబాద్ ఉప ఎన్నికలు, 2023 ఎన్నికల సమయంలో విచ్చలవిడిగా వార్‌రూంలు ఏర్పాటు చేసి అనధికారికంగా వేలాది ఫోన్లు ట్యాపింగ్ చేసిన విషయం మీ ఆదేశాలతోనే జరిగిందా? లేక ఇందులో కేటీఆర్, హరీశ్‌రావు, సంతోషల పాత్ర ఉందా?" అనే ప్రశ్నలను సైతం సిట్ అధికారులు కేసీఆర్‌కు సంధించినట్లు తెలిసింది. కేసీఆర్ విచారణ కొనసాగుతున్న క్రమంలో దర్యాప్తు తీరును సిట్ చీఫ్, హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ పర్యవేక్షించారు. దర్యాప్తు అధికారులతో ఆయ న ఎప్పటికప్పుడు మాట్లాడుతూ.. కేసీఆర్ ఇస్తున్న సమాధానాలు తెలుసుకుంటూ మరికొన్ని ప్రశ్నలకు సంబంధించి సూచనలు జారీ చేసినట్లు సమాచారం. కాగా, సాయంత్రం 6.30 గంటలకు విచారణ అధికారులు కేసీఆర్‌కు టీ బ్రేక్ ఇచ్చారు. ఆ తర్వాత 7.45 ప్రాంతంలో విచారణ ముగించారు. అవసరమైతే మరోసారి విచారణకు పిలుస్తామని చెప్పినట్లు తెలిసింది. విచారణ బృందంలో కేసు దర్యాప్తు అధికారి, జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి, డీఐజీ విజయకుమార్, డీసీపీ నారాయణరెడ్డి, అదనపు ఎస్పీలు కేఎస్ రావు, రవీందర్‌రెడ్డి, ఏసీపీ శ్రీధర్ ఉన్నారు. విచారణ ముగిసిన తర్వాత వారు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు చేరుకుని సిట్ చీఫ్ సజ్జనార్‌కు కేసీఆర్‌ను విచారించిన తీరును వివరించారు. ఇక ఈ కేసులో తుది చార్జిషీట్ దాఖలుకు అవసరమైన సాక్ష్యాధారాలను సిద్ధం చేసుకోవడానికి ముందు మరోసారి కేటీఆర్, హరీశ్‌రావు, సంతోషరావులను సిట్ అధికారులు విచారించవచ్చని తెలుస్తోంది. సిట్ విచారణ అనంతరం కేసీఆర్ బయటకు వచ్చి పార్టీ నేతలు, కార్యకర్తలకు అభివాదం చేశారు. అనంతరం రాత్రి 8.30 గంటల సమయంలో నందినగర్ నివాసం నుంచి బయలుదేరి తిరిగి ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు.

## ఎమ్మెల్యేల కొనుగోలు ఆడియో రికార్డులను మీకు ఎవరిచ్చారు?

గతంలో ఎమ్మెల్యేల కొనుగోలుకు సంబంధించి చోటుచేసుకున్న ఫాంహౌస్ వ్యవహారంపైనా కేసీఆర్‌ను సిట్ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. "ఈ వ్యవహారం బయటపడిన సమయంలో మీరు విలేకరుల సమావేశం పెట్టి సీఎం హోదాలో కొన్ని ఆడియో రికార్డులను బహిరంగపరిచారు. వాటిని మీకు ఎవరిచ్చారు? ఆ కేసులో నిఘా, ఫోన్ ట్యాపింగ్ కొనసాగించాలని మీరే ఆదేశించారా?" అనే ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది.

# సిట్ అంటే సీఎం రేవంత్ ఇన్‌స్ట్రక్షన్స్ టీమ్

## కేసీఆర్‌కు నోటీసులు కక్షసాధింపు: హరీశ్ రావు



**హైదరాబాద్, ఫిబ్రవరి 1:** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో విచారణ జరుపుతున్న సిట్.. స్వతంత్ర దర్యాప్తు సంస్థ కాదని, అది పూర్తిగా సీఎం రేవంత్‌రెడ్డి ఇన్‌స్ట్రక్షన్స్ టీమ్‌లా మారిపోయిందని బీఆర్ఎస్ శాసనసభా పక్ష ఉపనేత హరీశ్‌రావు ఆరోపించారు. విదేశాల్లో ఉండి.. రేవంత్‌రెడ్డి ఫోన్ ద్వారా ఆదేశాలిస్తే.. ఇక్కడ పోలీసులు పనిచేస్తున్నారని విమర్శించారు. పోలీసులు అతిగా వ్యవహరిస్తున్నారని, గజ్వేల్ నుంచి హైదరాబాద్ దాకా వేలాది మంది మోహరించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నేత కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడం కచ్చితంగా రాజకీయ కక్ష సాధింపేనని హరీశ్‌రావు ఎక్స్‌లో పేర్కొన్నారు.

# సోనియా, రాహుల్‌లను ఈడీ పిలిస్తే ధర్నాలు చేయలేదా?

## మేం ఏ తప్పూ చేయలేదని అర్థమై ఉంటుంది: కేటీఆర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 1 :** "గతంలో రాహుల్, సోనియాలను ఈడీ విచారణకు పిలిస్తే రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు ఎందుకు ధర్నాలు చేశారో.. ఇప్పుడు పనికిరాని విచారణ పేరిట మా నాయకుడిని విచారణకు పిలిచినందుకు మేమూ ధర్నా చేశాం" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తాము, తమ నాయకుడు ఏ తప్పూ చేయలేదని రాష్ట్ర పోలీస్ యంత్రాంగానికి, సిట్ అధికారులకు నేటితో అర్థమై ఉంటుందని వ్యాఖ్యానించారు. ఆదివారం నందినగర్ నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. లీకులు, అబద్ధాలు, అపోహలు సృష్టిస్తూ కాంగ్రెస్ నాయకులు పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు. కోఠిలో తుపాకీతో కాల్పులు జరిపి లక్షల రూపాయలు దోపిడీ జరిగితే, గంజాయి స్మగ్లర్లు ఒక ఎక్సైజ్ కానిస్టేబుల్‌ను బండితో తొక్కించి చంపేస్తే ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కాళేశ్వరం, ఫార్ములా-ఈ, విద్యుత్ కుంభకోణాలంటూ హడావుడి చేశారని, వాటిలో ఏమీ లేదని తేలిందని, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలోనూ ఏమీ లేదని త్వరలోనే వెల్లడైతుందని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణ ఏం తప్పు చేసింది?

**బడ్జెట్ కేటాయింపుల్లో అన్ని విధాలా రాష్ట్రానికి తీరని అన్యాయం**

**ప్రధాని మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎంపీలు ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం శూన్యం**

**అయినా మళ్లీ కలిసి వినతి పత్రాలివ్వాలి**

**తెలంగాణ రైజింగ్ ప్రతిపాదనలను అసలు పట్టించుకోలేదు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**హైదరాబాద్ :** కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన రూ.59.47 లక్షల కోట్ల బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి కేటాయిం పులు లేకపోవడం అన్యాయమని భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు క్యాబినెట్ మంత్రులు, పార్లమెంటు సభ్యులు పలుమార్లు బృందాలుగా వెళ్లి ప్రధాన మంత్రి నరేయ చేశాడా. ఆర్థిక నిర్మల సీతారామన్లను కలిసి విన్నవించినప్పటికీ బడ్జెట్లో " కేటాయింపులు లేకపోవడం తీవ్ర నిరాశపరిచిందని పేర్కొన్నారు. నివర్కొన్నారు. ఆదివారం ప్రజాభవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. మూసి పునర్జీవం, రీజినల్ రింగ్ రోడ్, హైదరాబాద్ నగర అభివృద్ధి. మెట్రో రైల్ విస్తరణ, ఇతర మౌలికసదు పాయాల కోసం బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని ఆశించామన్నారు. బయో ఫార్మా ముందుగా కేంద్రానికి గుర్తు రావాల్సింది తెలంగాణ ప్రభుత్వమేనని, కానీ కేంద్రం ప్రకటించిన బయో ఫార్మాలో తెలంగాణకు నిధులను పొందుపరచకపోవడం తీవ్ర నిరాశపరిచిందని మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్లో ఎలక్ట్రానిక్స్ కు రూ.40 వేల కోట్లకేటాయింపులు చేశారని, కానీ ఇందులో కూడా తెలంగాణకు ఒక్క పైసా ఇవ్వకపోవడం అన్యాయమని వాపోయారు. హైదరాబాదులో ఎలక్ట్రానిక్ ఎకో సిస్టం విస్తారంగా అభివృద్ధి చెందినా కేంద్రం గుర్తించలేదన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈసీఐఎల్ లాంటి సంస్థలను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్స్ అంటే హైదరా బాద్ హైదరాబాద్ అంటే ఎలక్ట్రానిక్స్ అన్నట్లుగా ఉన్న తెలంగాణ రాష్ట్రానికి ఈ విభాగంలో నిధులు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. ఫార్మా హబ్ ప్రపంచానికి హైదరాబాద్ గుర్తింపు కోవిడ్ సమయంలో ఈ దేశానికే కాకుండా ప్రపంచాన్నికి కూడా భారత్ బయోటెక్ ఔషధాలను అందించిందని, సాక్షాత్తు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కోవిడ్ సమయంలో హైదరాబాద్ను సంద ర్శించారన్నారు. కానీ ఫార్మ హబ్లో కూడా తెలంగాణను పేర్కొన లేదన్నారు. ఆరెంజ్ ఎకానమీలో హైదరాబాద్ సెంట్రిక్ ముంబైకి తరలించారు. తెలంగాణ ఏమి తప్పు చేసింది. ఆడియో వీడియో గేమింగ్ కామెక్స్ లాంటి వాటికి హైదరాబాద్ నగరం బిగెస్ట్ సెంటర్, ఆరెంజ్ ఎకానమీలో హైదరాబాద్ పై దృష్టి పెట్టకుండా ముంబైలో పెట్టడం ఏమిటని కేంద్రాన్ని తప్పుపట్టారు. హైదరాబాద్ మెడికల్ హబ్ అభివృద్ధి చెందుతున్న సమయంలో దేశంతో పాటు ఇతర దేశాల నుంచి కూడా హైదరాబాదులో అందుబాటులో ఉన్న మెడికల్ ఫెసిలిటీని ఉపయోగించుకోవడానికి వస్తున్నారన్నారు. రీజినల్ మెడికల్ వ్యాల్యూ హబ్లో ఇతర రాష్ట్రాలకు అవకాశం ఇచ్చి తెలంగాణకు ఎందుకు ఇవ్వలేదని ఆయన అభ్యంతరం తెలిపారు..

### టూరిజంలోనూ..

టూరిజం విభాగంలో కూడా తెలంగాణ రాష్ట్రాన్ని పొందుపరచక పోవడం అన్యాయమన్నారు. యునెస్కో గుర్తించిన రామప్ప లాంటి హెరిటేజ్ దేవాలయం, మన్ననూరు టైగర్ రిజర్వ్ ఫారెస్ట్, కవ్వాల్ జర్వ్ ఫారెస్ట్, వాటర్ ఫాల్స్, కృష్ణ గోదావరి తీరం వెంట ఉన్న ఆలయాలు, అటవీ ప్రాంతాలని విస్కరించారన్నారు. ఇటీవల జరిగిన మేడారం సమ్మక్క సారక్క జాతరకు న్యూజిలాండ్ దేశస్తులు వచ్చి దర్శించుకు న్నారన్నారు. ఇంత గొప్పగా ఉన్న తెలంగాణ టూరిజంను ప్యాకేజీలో పేర్కొనలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

### ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి అన్యాయం..

ఎస్సీ ఎస్టీ మైనార్టీల సంక్షేమంపై ఈ బడ్జెట్లో దృష్టి సారించలేద ని విమర్శలు గుప్పించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర చర్యలతో గ్రామీణ ప్రాంత పేదలకు తీవ్ర నష్టం జరగనుంద న్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న వికసిత్ భారత్ లక్ష్యానికి కాంట్రి బ్యూట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 2047 నాటికి త్రీ మిలియన్ డాలర్ ఎకానమీగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న తీరును వెల్లడించారు. ఈ లక్ష్యం చేరుకోవడానికి తెలంగాణ కీలకమని గుర్తించి, రాష్ట్ర అభివృద్ధి బలమైన పునాదులకు ప్రోత్సాహం అందించి ముందుకెళ్లాల్సిన కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే పరమావదిగా పెట్టుకొని రాజకీయాల కతీరంగా తెలంగాణ పార్లమెంటు సభ్యులు ఈ బడ్జెట్ సెషన్లో ప్రధాసమంత్రి నరేంద్రమోడీ, ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్లను క నిధులు కేటాయించాలని వినతిన వినతి పత్రాలు ఇవ్వాలని కోరారు.

---

# తెలంగాణకు 'మెడికల్ టూరిజం హబ్'!

**కేంద్రం ప్రకటించిన ఐదింటిలో ఒకటి దక్కే అవకాశముందంటున్న వైద్య వర్గాలు**

**ఫ్యూచర్ సిటీలో వెయ్యి ఎకరాల్లో ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే సీఎం రేవంత్ నిర్ణయం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 1 :** దేశంలో ఐదు రీజినల్ మెడికల్ హబ్‌లను ఏర్పాటు చేస్తామని కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన నేపథ్యంలో.. తెలంగాణకు ఒకటి దక్కే అవకాశముందని వైద్య వర్గాలంటున్నాయి. దేశాన్ని ప్రధాన వైద్య పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో 5 చోట్ల మెడికల్ హబ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రం తెలిపింది. ఈవన్నీ కూడా సమగ్ర ఆరోగ్య సంరక్షణ కేంద్రాలుగా సేవలందిస్తాయని.. వైద్యులు, పారామెడికల్ సిబ్బందికి పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వెల్లడించింది. అయితే ఫ్యూచర్ సిటీలో మెడికల్ టూరిజాన్ని వెయ్యి ఎకరాల్లో ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇదివరకే ప్రకటించారు. అది కూడా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే ఆ ప్రాంతంలో మెడికల్ టూరిజం హబ్ ఏర్పాటుకు అవకాశాలున్నాయని వైద్యరంగ నిపుణులు చెబుతున్నారు. ఇక ఈసారి కేంద్ర బడ్జెట్‌లో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం), ఆయుష్మాన్ భారత్ లాంటి పథకాలకు నిధులు పెరిగాయి. ఎన్‌హెచ్‌ఎంకు ఈసారి 6.2% నిధులు పెంచి రూ.39,390 కోట్లు కేటాయించిన నేపథ్యంలో ఆమేరకు రాష్ట్రానికి అదనంగా రూ.90 కోట్ల నుంచి 100 కోట్ల వరకు వచ్చే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆయుష్మాన్ భారత్ పథకానికి రూ.500 కోట్లు పెంచి మొత్తంగా రూ.9,500 కోట్లు కేటాయించడంతో తెలంగాణకు వచ్చే నిధులు కూడా పెరగనున్నాయి. ఇటు జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాని (ఎన్‌ఏసీపీ)కి రికార్డు స్థాయిలో నిధులు పెంచారు. గతేడాది రూ.2,661 కోట్లుండగా, ఏకంగా 30.6% పెంచి రూ.3,477 కోట్లు కేటాయించారు. దీంతో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీకి సైతం జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (న్యాకో) నుంచి నిధులు పెరగనున్నాయి. ఇక సీజీహెచ్‌ఎస్ కింద పెన్షనర్ల వైద్యానికి కేటాయింపులు 7.5% పెరిగి రూ.6,340 కోట్లకు చేరాయి. దీంతో పెన్షనర్లకు ఊరట లభించనుంది.

---

# కేంద్ర పన్నుల్లో వాటా కింద రాష్ట్రానికి పెరిగిన నిధులు

**కేంద్ర బడ్జెట్ ప్రకారం రూ.33,180.78 కోట్లు రాక**

**ఆర్థిక సంఘం సిఫారసులతో రూ.1098.90 కోట్ల పెరుగుదల**

**రాష్ట్రం హారిజాంటల్ వాటా 2.102 నుంచి 2.174 శాతానికి..**



**హైదరాబాద్, ఫిబ్రవరి 1 :** ఈసారి కేంద్ర ప్రభుత్వ పన్నుల వాటాలో రాష్ట్రానికి కాస్త ఊరట లభించింది. 16వ ఆర్థిక సంఘం చేసిన సిఫారసుల మేరకు ఆ వాటాలో పెరుగుదల కనిపిస్తోంది. రాష్ట్రానికి మొత్తం రూ.33,180.78 కోట్లు రానున్నాయి. రాష్ట్రాల నుంచి కేంద్రం వసూలు చేసే అన్ని రకాల పన్నుల మొత్తం నుంచి కొంతమేర తిరిగి పంచుతుంది. రాష్ట్రాలకు ఎంత శాతం నిధులు పంచాలో ఆర్థిక సంఘాలు సిఫారసు చేస్తాయి. వెర్టికల్‌గా పాత 41 శాతాన్నే కొనసాగించాలంటూ 16వ ఆర్థిక సంఘం సిఫారసు చేసింది. ఇది ఈ ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చి ఐదేళ్ల పాటు 2031 వరకు అమల్లో ఉంటుంది. ఈ 41 శాతాన్ని మళ్లీ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు వివిధ అంశాల ఆధారంగా హారిజాంటల్‌గా పంచాల్సి ఉంటుంది. దీని కింద కేంద్ర ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో మొత్తం రూ.15,26,255 కోట్లు కేటాయించింది. ఇందులో హారిజాంటల్ పంపక శాతం 2.174 ప్రకారం రాష్ట్రానికి రూ.33,180.78 కోట్లు రానున్నాయి. 2021-26 మధ్య కాలంలో అమల్లో ఉన్న 15వ ఆర్థిక సంఘం రాష్ట్రానికి 2.102 శాతాన్ని మాత్రమే సిఫారసు చేసింది. కానీ 16వ ఆర్థిక సంఘం దాన్ని 0.072 మేర పెంచి, 2.174 శాతంగా నిర్ధారించింది. 2.102 శాతం ప్రకారమైతే... రాష్ట్రానికి రూ.32,081.88 కోట్లు మాత్రమే వచ్చేవి. 0.072 శాతం పెరగడం వల్ల అదనంగా రూ.1,098.90 కోట్లు పెరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం విపత్తుల నిర్వహణ, పన్నుల వసూళ్లు, విద్యుత్తు సంస్కరణలు వంటి వాటిలో మెరుగైన ఫలితాలు సాధించడంతో 16వ ఆర్థిక సంఘం పన్నుల వాటా శాతాన్ని 0.072 మేర పెంచింది. దీంతో కేంద్ర పన్నుల్లో వాటా కింద మొత్తం రూ.33,180.78 కోట్లు సమకూరడం రాష్ట్రానికి కాస్త ఉపశమనమే. కాగా.. 2025-26లో కేంద్ర పన్నుల్లో వాటా కింద రూ.29,899 కోట్లు రావాలి. కానీ నికరంగా రూ.21,195.18 కోట్లు వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో పొందుపర్చింది. డిసెంబరు నాటికి రూ.14,982.82 కోట్లు (70.69%) విడుదలయ్యాయి. 2025-26లో అంచనా వేసిన రూ.29,899 కోట్ల కంటే ఈ తాజా బడ్జెట్‌లో వస్తాయని అనుకుంటున్న రూ.33,180.78 కోట్లను పరిగణనలోకి తీసుకుంటే రాష్ట్రానికి ఈసారి రూ.3,281.78 కోట్లు పెరిగినట్లే.

---

# ఇది సంస్కరణల ఎక్స్‌ప్రెస్!

**కేంద్ర బడ్జెట్‌తో తెలంగాణకూ లబ్ధి: కిషన్‌రెడ్డి**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 :** ఈ బడ్జెట్ 'సంస్కరణల ఎక్స్‌పట్రస్' అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభివర్ణించారు. రక్షణ రంగాన్ని మరింత శక్తిమంతం చేసుకుంటూ.. రైల్వే, ఫార్మా, వ్యవసాయం, మహిళా సంక్షేమం వంటి రంగాలకు ప్రాధాన్యం లభించిందనిచెప్పారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారేందుకు ఈ బడ్జెట్ తొలి అడుగు అని చెప్పారు. కేంద్ర బడ్జెట్‌తో తెలంగాణకు మేలు కలుగుతుందన్నారు. తెలంగాణకు 2025-26లో పన్నుల వాటాగా రూ.29,280కోట్లు రాగా 2026-27లో 13.5శాతం పెరుగుదలతో రూ.33,180కోట్లు వస్తాయని తెలిపారు. 7 హైస్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటిస్తే అందులో మూడు హైదరాబాద్ నుంచే ప్రారంభమవుతున్నాయని గుర్తుచేశారు. బయోఫార్మా శక్తి పథకం ద్వారా ఫార్మా, టీకాల రాజధానిగా ఉన్న హైదరాబాద్‌కు మరింత లబ్ధి చేకూరుతుందని చెప్పారు. ఎరువుల సబ్సిడీలో సింహభాగం తెలంగాణకే కేటాయించినట్లు తెలిపారు. తెలంగాణలోని 33 జిల్లాలకు ఒక్కో బాలికల హాస్టల్ రానుందన్నారు.

# సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్.. వట్టి నీటి మూటలే

**కేంద్ర బడ్జెట్‌పై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 1 :** తెలంగాణ అభివృద్ధిపై 'సబ్‌కా సాథ్-సబ్‌కా వికాస్' అనే కేంద్ర ప్రభుత్వ నినాదం వట్టి నీటి మూటలేనని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ధ్వజమెత్తారు. అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం ఉంటుందని చెబుతూనే.. నిధుల కేటాయింపుల్లో తెలంగాణపై రాజకీయ వివక్ష చూపడం నైతికత అనిపించుకోదని చెప్పారు. దేశ జీడీపీలో 5శాతానికి పైచిలుకు వాటా గల తెలంగాణ పేరును ఒక్కసారైనా ప్రస్తావించకపోవడం గర్హనీయమని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'ఆర్థిక హేతుబద్ధత ఆధారంగా రూపొందించాల్సిన బడ్జెట్‌లో కేంద్రం తన రాజకీయ అనుకూలతకు ప్రాధాన్యం ఇచ్చి.. తెలంగాణ వంటి ప్రగతి శీల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసింది' అని ఆరోపించారు. హైస్పీడ్ రైల్ కారిడార్లతో తెలంగాణకు మమ అనిపించిన కేంద్ర వివక్షపూరిత వైఖరిపై 8 మంది తెలంగాణ బీజేపీ ఎంపీలు జవాబు చెప్పాలని మంత్రి దుద్దిళ్ల డిమాండ్ చేశారు.

# బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచేయి: హరీశ్‌రావు

**రేవంత్, బీజేపీ నేతలు సమాధానం చెప్పాలి: కేటీఆర్**



**హైదరాబాద్, ఫిబ్రవరి 1 :** తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని, దేశ ఆర్థికవృద్ధికి ఇంజన్‌లా ఉన్న ఈ రాష్ట్రానికి బడ్జెట్‌లో నిధుల కేటాయింపులో మొండిచేయి చూపారని బీఆర్ఎస్ శాసన సభా పక్ష ఉపనేత హరీశ్‌రావు విమర్శించారు. రాష్ట్రం నుంచి బీజేపీకి 8 మంది, కాంగట్రస్‌కు 8 మంది ఎంపీలున్నా ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా తీసుకురాలేకపోయారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి 60 సార్లు ఢిల్లీకి వెళ్లినా ఫలితం శూన్యమన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులున్నా రాష్ట్రానికి నిధులు రాబట్టలేకపోవడం వారి అసమర్థతకు నిదర్శనమని అన్నారు. బడ్జెట్‌లో తెలంగాణకు మరోసారి అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తెలంగాణకు రూపాయి కూడా కేటాయించని ఈ బడ్జెట్‌పై బీజేపీ నేతలు కూడా ప్రజలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# దేశీయ తయారీ రంగానికి ఊతం

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 1 :** వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 2026-27 బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు అన్నారు. ఈ బడ్జెట్ వికసిత్ భారత్ నిర్మాణ ఆశయంగా మాత్రమే కాకుండా వాస్తవంగా మారే దిశగా దేశాన్ని ముందుకు నడిపించేలా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఈ బడ్జెట్ గర్వకారణమని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు హైస్పీడ్ రైల్ కారిడార్ల ప్రకటనతో రాష్ట్రం జాతీయ వృద్ధి యంత్రంగా మరింత బలపడుతుందని తెలిపారు. ఇది మార్పును తీసుకొచ్చే బడ్జెట్ అని, ఆర్థిక బలం నుంచి జాతీయ సామర్థ్యానికి, అంత్యోదయం నుంచి అభ్యుదయానికి దేశాన్ని నడిపించే స్వర్ణయాత్రకు ఈ బడ్జెట్ బాటలు వేస్తుందన్నారు. దేశీయ తయారీ రంగానికి ఊతమివ్వడంతోపాటు ఇంధన భద్రతను బలోపేతం చేస్తుందని, దిగుమతులపై ఆధారపడే విధానంలో మార్పు వస్తుందని వివరించారు. ఉపాధి సృష్టి, వ్యవసాయ ఉత్పాదకత పెంపు, కొనుగోలు శక్తి వృద్ధి, నాణ్యమైన విద్య, వైద్య సేవల విస్తరణకు బడ్జెట్ బలమైన పునాది వేస్తుందన్నారు. ప్రధాని మోదీకి, నిర్మలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.


# సంస్కరణల రైలుకు చోదక శక్తి బడ్జెట్

**140 కోట్ల భారతీయుల ఆకాంక్షలకు ప్రతిబింబం**

**దేశ ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది**

**వికసిత్ భారత్ నిర్మాణానికి ఊతం**

**బడ్జెట్ ప్రధాని మోడీ ప్రశంసలు**



**న్యూఢిల్లీ:** మనం ఎక్కిన సంస్కరణల ఎక్స్ప్రెస్ రైలుకు కొత్త శక్తిని, కొత్త వేగాన్ని బడ్జెట్ ఇస్తుందని ప్రధాని మోడీ తెలిపారు. ఈ మేరకు ఆదివారం చేసిన ప్రకటనలో ఈ బడ్జెట్ చారిత్రాత్మకమైనది. ఇది దేశంలోని మహిళా శక్తిని బలంగా ప్రతిబింబిస్తుంది. వరుసగా 9వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టడం ద్వారా మహిళా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త రికార్డు సృష్టించారు. దేశ ఆకాంక్షలను ఈ బడ్జెట్ ప్రతిబింబిస్తుంది. ఇది ఆశయభరితమైనది. దేశ ప్రజల కలలను నెరవేరుస్తుంది. వికసిత్ భారత్ 2047 లక్ష్యం వైపు పయనిస్తున్న భారత్ ప్రయాణానికి ఇది బలమైన పునాది వేస్తుంది. మనం ఎక్కిన సంస్కరణల ఎక్స్ప్రెస్ రైలుకు ఈ బడ్జెట్ కొత్త శక్తిని, కొత్త వేగాన్ని అందిస్తుంది. ఇది వర్తమాన కలలను నిజం చేస్తుంది. భారతదేశ భవిష్యత్తును మరింత బలోపేతం చేస్తుంది. ఇది అవకాశాల హైవేలాంటిది. ప్రస్తుత కలలను నెర వేరుస్తూ, భారతదేశ ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుంది అని అన్నారు.

**గ్రామీణ భారత్ బలో పేతం**

140కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను ఈ బడ్జెట్ ప్రతిబింబిస్తుంది. సంస్కరణలను మరింత బలోపేతం చేస్తుంది. వికసిత్ భారత్ నిర్మాణానికి దోహదపడుతుంది. ఈ బడ్జెట్ పేదలను మరింత బలోపేతం చేసే బడ్జెట్. అన్నదాతలను బలోపేతం చేసే బడ్జెట్. యువ శక్తిని, మహిళా శక్తిని బలోపేతం చేసే బడ్జెట్. గ్రామాలను బలోపేతం చేసే బడ్జెట్. రైతుల ఆదాయాన్ని పెంచే బడ్జెట్. ఆత్మనిర్భర్ భారత్ను, మేక్ ఇన్ ఇండియాను ప్రోత్సహించే బడ్జెట్. రైతుల ఆదాయాన్ని పెంచడం, గ్రామాలను బలోపేతం చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను ఈ బడ్జెట్ మరింత బలపరుస్తుందని ప్రధాని తెలిపారు


# వాస్తవాలను విస్మరించారు

**నిరుద్యోగం, రైతుల కష్టాలను ప్రభుత్వం విస్మరించిందని రాహుల్ ఆరోపణ**

**స్టాక్ మార్కెట్ పతనానికి బడ్జెట్టే కారణమన్న అఖిలేశ్ యాదవ్**

**ఇది కేవలం 5 శాతం మంది ప్రజల కోసమేనని విమర్శ**

**మధ్యతరగతి, రైతులు, కార్మికులకు తీవ్ర నిరాశే మిగిలిందని వ్యాఖ్య**



**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్పై విపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాయి. దేశం ఎదుర్కొంటున్న వాస్తవ ఆర్థిక, సామాజిక సవాళ్లను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. నిరుద్యోగం, తయారీ రంగం క్షీణత, రైతుల కష్టాలు వంటి కీలక సమస్యలను పరిష్కరించడంలో ఈ బడ్జెట్ ఘోరంగా విఫలమైందని ఆయన ఆదివారం విమర్శించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ స్పందించారు. "ఉద్యోగాలు లేని యువత, పడిపోతున్న తయారీ రంగం, దేశం నుంచి తరలిపోతున్న పెట్టుబడులు, కుప్పకూలుతున్న కుటుంబ పొదుపు, రైతుల కష్టాలు, పొంచివున్న ప్రపంచ ఆర్థిక సంక్షోభాలు... వీటన్నింటినీ బడ్జెట్ పట్టించుకోలేదు. దిద్దుబాటు చర్యలకు నిరాకరిస్తున్న ఈ బడ్జెట్, భారతదేశ వాస్తవ సంక్షోభాల పట్ల గుడ్డిగా వ్యవహరిస్తోంది" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. రాహుల్తో పాటు ఇతర విపక్ష నేతలు కూడా బడ్జెట్పై పెదవివిరిచారు. వృద్ధిని పునరుద్ధరించడానికి, ఉపాధి కల్పించడానికి ఇందులో సరైన సంస్కరణలు లేవని విమర్శించారు. సమాజ్వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ మరో అడుగు ముందుకేసి, స్టాక్ మార్కెట్ పతనానికి బడ్జెట్టే కారణమని ఆరోపించారు. "బీజేపీ బడ్జెట్ ఫలితం ఇదిగో.. షేర్ మార్కెట్ భారీగా కుప్పకూలింది. ఆదివారం మార్కెట్ తెరుస్తారా లేదా అన్నది ప్రశ్న కాదు, అది ఇంకా ఎంత పడిపోతుందన్నదే అసలు ప్రశ్న అని మేము ముందే చెప్పాం" అని ఆయన అన్నారు. ఈ బడ్జెట్ కేవలం 5 శాతం మంది ప్రజల కోసమేనని, కమీషన్లు దక్కించుకోవడానికి, బీజేపీ సొంత వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చడానికే దీన్ని రూపొందించారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. "ఇది బీజేపీ తరహా అవినీతికి కంటికి కనిపించని లెక్కల చిట్టా" అని అఖిలేష్ అభివర్ణించారు. అనియంత్రితంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం సమయంలో పన్ను ఉపశమనం కల్పించకపోవడం 'పన్ను దోపిడీ' కిందకే వస్తుందని ఆయన విమర్శించారు. సంపన్నులకు వ్యాపారం, ప్రయాణాల కోసం పదుల రకాల మినహాయింపులు ఇచ్చి, నిరుద్యోగులకు మాత్రం 'ఆశల ఖాళీ పళ్లెం' చూపించారని ఎద్దేవా చేశారు. ఈ బడ్జెట్ వల్ల మధ్యతరగతి ప్రజలు పూర్తిగా మోసపోయినట్లు భావిస్తున్నారని, పేదలు మరింతగా కుంగిపోతున్నారని అన్నారు. రైతులు, కార్మికులు, చిరు వ్యాపారులు టెలిస్కోప్తో వెతికినా తమ కోసం ఇందులో ఏమీ కనిపించలేదని, ఇది తీవ్ర నిరాశాజనకమైన, దారుణమైన బడ్జెట్ అని అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. బడ్జెట్పై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇది విజన్, మిషన్, దిశానిర్దేశం లేని బడ్జెట్ అని, పూర్తిగా అబద్ధాలతో నిండి ఉందని ఆమె అభివర్ణించారు. ఢిల్లీ పర్యటనకు బయలుదేరే ముందు కోల్కతా విమానాశ్రయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ బడ్జెట్ ద్వారా కేంద్రం దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తోందని ఆరోపించారు. "ఈ బడ్జెట్కు ఎలాంటి లక్ష్యం లేదు. ఇది పూర్తిగా పేదలు, మహిళలు, రైతులు, యువత, సామాన్యులతో పాటు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు వ్యతిరేకమైనది. విద్యా రంగానికి కేటాయింపులు లేవు. విద్యా సబ్సిడీ, సామాజిక భద్రతా సబ్సిడీ, ఎరువుల సబ్సిడీలను తగ్గించారు. ఇది పూర్తిగా అబద్ధాల కుప్ప" అని మమత తీవ్రంగా విమర్శించారు. పశ్చిమ బెంగాల్కు కేంద్రం ఒక్క పైసా కూడా కేటాయించలేదని ఆమె ఆరోపించారు. "మా రాష్ట్రానికి నిధులు ఇవ్వలేదు. జీఎస్టీ రూపంలో మా డబ్బును వారే తీసుకెళ్లి, తిరిగి మేమే ఇస్తున్నట్టు గొప్పలు చెబుతున్నారు. ప్రభుత్వాన్ని నడిపే నైతిక హక్కు వారికి లేదు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు

# యువశక్తి.. వికసిత్ స్ఫూర్తి

**సుంకాలకు జంకం..ఆత్మనిర్భర శంఖం**

**ట్రంప్ దెబ్బతో కుదేలైన రంగాలకు చేయూత**

**'కష్టమ్స్' తగ్గింపు.. ఎగుమతులు పెంచే వ్యూహాలు**

**దేశంలో మరిన్ని మెగా టెక్స్టైల్ పార్కులు**

**రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్లు.. ఏపీకి ఒకటి**

**2047 వరకూ డేటా సెంటర్లకు ట్యాక్స్ హాలిడే**

**మూలధన వ్యయం లక్ష కోట్లు పెంపు**

**నిర్మాణ, తయారీ రంగాలకు మరింత ప్రోత్సాహం**

**సెమీ కండక్టర్ పరిశ్రమకు 40 వేల కోట్లు**

**2 లక్షల కోట్ల మేర తగ్గిన పన్ను వసూళ్లు**

**పలు పథకాలకు కేటాయింపుల్లో కోతలు**

**9వసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మల**

**ఎస్టీటీ దెబ్బ.. సెన్సెక్స్ 1,546 పాయింట్లు పతనం**





**న్యూఢిల్లీ:** జాతీయ, అంతర్జాతీయ సవాళ్లకు దీటుగా బడ్జెట్లో 'స్వదేశీ మంత్రం' పఠించారు! సుంకాలకు జంకేది లేదంటూ ఆత్మ నిర్భర అస్త్రానికి పదును పెట్టారు! ట్రంప్ సుంకాలతో దెబ్బతిన్న రంగాలకు 'కస్టమ్స్' తగ్గించారు! నిర్మాణ, తయారీ రంగాలకు మరింత 'బూస్ట్' ఇచ్చారు! గ్లోబల్ మార్కెట్లతో కలిసిమెలిసి సాగాలని.. ఎగుమతులను మరింతగా విస్తరించాలని సంకల్పించారు! జెన్జీకి జైకొట్టారు! ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచేందుకు సంకల్పం చెప్పుకొన్నారు! వ్యక్తిగత ఆదాయ పన్ను విషయంలో మాత్రం ఎటువంటి మార్పులూ చేయలేదు. ఉద్యోగులకు ఎటువంటి ఊరట కల్పించలేదు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.53.47 లక్షల కోట్ల బడ్జెట్ను లోక్సభలో ప్రవేశపెట్టారు. ఇందులో మూలధన వ్యయానికే రూ.12.21 లక్షల కోట్లను కేటాయించారు. గత ఏడాదితో పోలిస్తే 8 శాతం అంటే.. దాదాపు లక్ష కోట్లను పెంచారు! భారత్ సహా ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య చిప్ల కొరత! దాని పరిష్కారానికి గతంలో ఏర్పాటు చేసిన ఇండియా సెమీకండక్టర్ మిషన్ను విస్తరించారు. రూ.22,919 కోట్లతో గత ఏడాది ఏప్రిల్లో ప్రారంభించిన ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ స్కీమ్కు కేటాయింపులను రూ.40 వేల కోట్లకు పెంచారు. అంతేనా, ఇప్పుడు ప్రపంచమంతా రేర్ ఎర్త్ మినరల్స్ చుట్టూ తిరుగుతోంది. అందుకే, గత ఏడాది నవంబరులో ప్రారంభించిన రేర్ ఎర్త్ పర్మినెంట్ మాగ్నెట్స్ స్కీముకు కొనసాగింపుగా రేర్ ఎర్త్ కారిడార్స్ ఏర్పాటు చేయనున్నారు.

ఆ ఖనిజాలు అధికంగా ఉన్న ఒడిసా, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చేయూత ఇవ్వనున్నారు. ఎగుమతి చేసే సముద్ర ఉత్పత్తుల ప్రాసెసింగ్కు ఉపయోగించే నిర్దిష్ట ముడి సరుకులపై సుంకం లేని దిగుమతుల పరిమితిని ఒకటి నుంచి మూడు శాతానికి పెంచారు. లెదర్, జౌళి ఉత్పత్తులు, సింథటిక్ ఫుట్వేర్ ఉత్పత్తుల ఎగుమతుల గడువును ఆరు నెలల నుంచి ఏడాదికి పెంచారు. కొన్ని రకాల రసాయనాల కోసం పూర్తిగా దిగుమతులపైనే ఆధారపడాల్సి వస్తోంది. అందుకే, మూడు కెమికల్ పార్కులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే, కంటెయినర్ల తయారీకి ఇప్పుడు డిమాండ్ పెరిగింది. అందుకే, రాబోయే ఐదేళ్లలో ఇందుకు రూ.10 వేల కోట్లను ఖర్చు చేయాలని సంకల్పించారు. బయో ఫార్మా మాన్యుఫాక్చరింగ్ హబ్ ఏర్పాటుకు రూ.10 వేల కోట్లను కేటాయించారు. ట్రంప్ సుంకాలతో దెబ్బతిన్న టెక్స్టైల్ రంగం అభివృద్ధికి సమ్మిళిత, సమగ్ర వ్యూహాన్ని రచించారు. మరిన్ని మెగా టెక్స్టైల్ పార్కులు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. 'స్వదేశీ'కి మూడంచెల వ్యూహాన్ని సిద్ధం చేశారు. మొదటి దశలో.. ఇతర దేశాలపై ఆధారపడాల్సి వస్తున్న రక్షణ, ఇంధన, ఆరోగ్య రంగాల్లో స్వయంసమృద్ధిపై వెంటనే దృష్టి పెట్టనున్నారు. ఐదు మెడికల్ హబ్లు, మూడు ఆయుర్వేద సంస్థలను ఏర్పాటు చేస్తారు. రెండో దశలో.. ఇతర దేశాలతో పోటీ పడేలా సెమీ కండక్టర్, అడ్వాన్స్డ్ మాన్యుఫాక్చరింగ్ ఎగుమతులకు పెద్దపీట వేయనున్నారు. మూడో దశలో.. దేశీయంగా సరసమైన ధరకు దొరకని ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటారు. వెరసి, ఒక్క మౌలిక సదుపాయాల రంగాని (ఇన్ఫ్రా)కే దాదాపు రూ.12 లక్షల కోట్లను ఖర్చు చేయనున్నారు. కాగా.. ఈసారి బడ్జెట్లో తెలుగు రాష్ట్రాలకు కాస్త ఊరట దక్కింది. దేశవ్యాప్తంగా ప్రకటించిన ఏడు హైస్పీడ్ రైల్ కారిడార్లలో మూడు హైదరాబాద్ నుంచే ప్రారంభం కానున్నాయి. వీటిలో రెండు ఏపీతోనూ అనుసంధానం అవుతాయి.

ఏపీలో రేర్ ఎర్త్ మినరల్ కారిడార్ ఏర్పాటు చేస్తారు. ఇక, హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్గా మారిన సంగతి తెలిసిందే. విశాఖలోనూ భారీ డేటా సెంటర్లు వస్తున్నాయి. వీటిని మరింత ప్రోత్సహించేలా విదేశీ కంపెనీలకు 2047 వరకూ ట్యాక్స్ హాలీడే ప్రకటించారు. జిల్లాకు ఒకటి చొప్పున బాలికల వసతి గృహాలూ ఏర్పాటు కానున్నాయి. అన్నదాతకు బడ్జెట్లో పెద్దగా తాయిలాలు లేవు. కానీ, కొబ్బరి రైతులకు కోకోనట్ ప్రమోషన్ స్కీమ్ ప్రకటించారు. జీడిపప్పు, కోకో, చందనం ఉత్పత్తుల్లో స్వయం సమృద్ధికి ప్రణాళికలు రచించారు. మహిళలకు సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల తరహాలో సెల్ఫ్ హెల్ప్ మార్ట్లు మినహా పథకాలు ప్రకటించలేదు. ఎంఎస్ఎంఈలకు రూ.10 వేల కోట్లతో ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్ను; రూ.2000 కోట్లతో సెల్ఫ్ రిలయంట్ ఇండియా ఫండ్ను ఏర్పాటు చేయనున్నారు. చివరిగా.. బడ్జెట్పై స్టాక్ మార్కెట్ పెదవి విరిచింది. ప్రారంభంలో పాజిటివ్గా కదలాడిన మార్కెట్ ఒక సందర్భంలో కుప్పకూలింది. సెన్సెక్స్ ఏకంగా 2400 పాయింట్లు పడిపోయింది. ఇందుకు కారణం.. ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ ట్రేడింగ్ను నిరుత్సాహపరచడానికి సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (ఎస్టీటీ)ను ఫ్యూచర్స్లో 0.02 శాతం నుంచి 0.05 శాతానికి; ఆప్షన్స్లో 0.01 శాతం నుంచి 0.15 శాతానికి పెంచడమే.

ఏటా బడ్జెట్ వేళ.. చేనేత కళావైభవాన్ని చాటిచెప్పేలా నిర్మలా సీతారామన్ ధరించే చీరలు అందరి దృష్టిని ఆకర్షిస్తాయి. చేనేత కళపై తనకున్న మక్కువ చూపుతూ.. ఈ ఏడాది బడ్జెట్ ప్రసంగం కోసం సొంత రాష్ట్రమైన తమిళనాడుకు చెందిన కాంజీవరం చీరను ఎంచుకున్నారు. బంగారు రంగు జరీ అంచుతో ఉన్న ముదురు ఎరుపు(మెజెంటా) రంగు చీరను ఆమె పసుపు రంగు బ్లౌజ్తో జత చేశారు. త్వరలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆ రాష్ట్రానికి చెందిన చీరను ధరించడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది.

**85నిమిషాల పాటు సాగిన బడ్జెట్ ప్రసంగం**

వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ను ప్రవేశపెట్టి రికార్డు సృష్టించిన నిర్మల... ఈ ఏడాది తన ప్రసంగాన్ని 85 నిమిషాల్లో క్లుప్తంగా ముగించారు. ఆదివారం ఉదయం 11గంటలకు ప్రారంభమైన ప్రసంగం మధ్యాహ్నం 12:25నిమిషాలకు ముగిసింది. నిర్మలా సీతారామన్ గత ప్రసంగాల నిడివిని పరిశీలిస్తే.. చాలా వరకు ప్రసంగాలు 90 నుంచి 120 నిమిషాల మధ్యలో ముగిశాయి. 2020లో బడ్జెట్ ప్రసంగం.. ఆమె కెరీర్లోనే కాకుండా దేశ చరిత్రలోనే అత్యంత సుదీర్ఘమైన ప్రసంగంగా రికార్డు సృష్టించింది. అప్పట్లో ఆమె 2గంటల 40నిమిషాల పాటు మాట్లాడారు. 2024లో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ను కేవలం 56నిమిషాల్లోనే ముగించారు. గతేడాది (2025) బడ్జెట్ ప్రసంగం 1గంట 14నిమిషాల పాటు, 2019లో ఆర్థికమంత్రిగా తొలి బడ్జెట్ ప్రసంగం 2 గంటల 17నిమిషాల పాటు కొనసాగింది.

**రంగాలవారీ కేటాయింపులు (కోట్లలో)**

| | |
|---|---|
| రవాణా | 5,98,520 |
| రక్షణ | 5,94.585 |
| గ్రామీణాభివృద్ధి | 2.73.108 |
| దేశభద్రత (హోంశాఖ) | 2,55,234 |
| వ్యవసాయం, అనుబంధ రంగాలు | 1.62,671 |
| విద్య | 1,39,289 |
| విద్యుత్ | 1.09.029 |
| ఆరోగ్యం | 1.04.599 |
| పట్టణాభివృద్ధి | 85,522 |
| ఐటీ, టెలికం | 74.560 |
| వాణిజ్యం, పరిశ్రమలు | 70.296 |
| సాంఘిక సంక్షేమం | 62.362 |
| సైంటిఫిక్ డిపార్ట్మెంట్స్ | 55.756 |
| పన్నుల పరిపాలన | 45.500 |
| విదేశీవ్యవహారాలు | 22.119 |
| ఫైనాన్స్ | 20,649 |
| ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి | 6.812 |

# రాష్ట్రాలకు 'గ్రాంట్లు' బంద్

**రెవెన్యూ లోటు, ప్రత్యేక గ్రాంట్లు అవసరం లేదు**

**ఖర్చులకు తగ్గట్టు సంపాదించుకునే శక్తి వాటికుంది**

**జీడీపీలో ద్రవ్యలోటు 3 శాతానికి మించకూడదు**

**కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు 41 శాతం వాటా**

**ఆమోదించిన ప్రభుత్వం.. లోక్సభలో పెట్టిన ఆర్థిక మంత్రి**

ఆర్థికంగా బలహీనంగా ఉన్న రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రెవెన్యూ లోటు గ్రాంట్లు, ప్రత్యేక గ్రాంట్లను ఇకపై ఇవ్వాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వానికి 16వ ఆర్థిక సంఘం సిఫారసు చేసింది. ఖర్చులకు అవసరమైన నిధులను సమకూర్చుకొనే శక్తి రాష్ట్రాలకు ఉందని తెలిపింది. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు ప్రస్తుతం ఇస్తున్న 41 శాతం వాటాను అలాగే కొనసాగించాలని సూచించింది. 16వ ఆర్థిక సంఘం నివేదికను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ నివేదికను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం లోక్సభలో ప్రవేశపెట్టారు. ఈ నివేదికలో ఆర్థిక సంఘం పలు కీలక సూచనలు చేసింది.. కేంద్ర పన్నుల్లో ప్రస్తుతం రాష్ట్రాలకు ఇస్తున్న 41 శాతం వాటానే వచ్చే ఐదేళ్లపాటు కొనసాగించాలి. కేంద్రం వసూలు చేసే సెస్‌లు, సర్‌చార్జీలు ఇందులోకి రావు. వాటిని పూర్తిగా కేంద్రమే తీసేసుకుంటుంది. దాదాపు అన్ని రాష్ట్రాలు ఆర్థిక స్వావలంబన సాధించినట్లు నిర్ధారణకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం.. ప్రస్తుతం పలు రాష్ట్రాకు ఇస్తున్న రెవెన్యూ లోటు గ్రాంట్లు, ప్రత్యేక గ్రాంట్లను వచ్చే ఐదేళ్లకు కొనసాగించాల్సిన అవసరం లేదని పేర్కొంది. దీంతో ఇకపై ఏ రాష్ట్రానికీ ఈ గ్రాంట్లు అందే అవకాశం లేదు. వచ్చే ఐదేళ్లలో స్థానిక సంస్థలకు రూ.7.91 లక్షల కోట్లు గ్రాంట్లుగా ఇవ్వాలని కమిషన్ చేసిన సిఫారసును కేంద్రం ఆమోదించింది. ఇందులో 60 శాతం గ్రామీణ స్థానిక సంస్థలకు, 40 శాతం పట్టణ స్థానిక సంస్థలకు అందుతాయి. అయితే, ఆయా స్థానిక సంస్థల ప్రగతి ప్రదర్శన ఆధారంగానే నిధులు విడుదల చేస్తారు. విపత్తు ప్రతిస్పందన, నిర్వహణకు వచ్చే ఐదేళ్ల కోసం రూ.2.04 లక్షల కోట్ల కార్పస్ ఫండ్ను ఏర్పాటు చేయాలన్న కమిషన్ సిఫారసును కేంద్రం ఆమోదించింది. రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్డీపీ)లో రాష్ట్రాల ద్రవ్యలోటు 3 శాతానికి మించకుండా కట్టడి చేయాలని కమిషన్ చేసిన సిఫారసును కేంద్రం ఆమోదించింది. రాష్ట్రాలు చేస్తున్న బడ్జెటేతర అప్పులను బడ్జెట్ ఖాతాల్లోకి తీసుకురావాలని చేసిన సిఫారసును కేంద్రం సూత్రప్రాయంగా ఆమోదించింది. ఈ సిఫారసు అమల్లోకి రావాలంటే రాష్ట్రాల ఆర్థిక చట్టాలను కూడా సవరించాల్సి ఉంటుంది.

# సెమీస్‌కు యువ భారత్

## సూపర్ సిక్స్ మ్యాచ్‌లో పాక్‌పై జయభేరి



బులవాయొ : ఐసీసీ అండర్-19 వన్డే ప్రపంచకప్‌లో యువ భారత జట్టు సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లింది. సూపర్ సిక్స్ గ్రూప్-డీలో భాగంగా ఆదివారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్.. 58 పరుగుల తేడాతో చిరకాల ప్రత్యర్థిని చిత్తుచేసి ఇటీవల ఆసియా కప్ ఫైనల్‌లో ఆ జట్టు చేతిలో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకుంది. బౌలింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై బ్యాట్‌తో మోస్తరు స్కోరు చేసినప్పటికీ బంతితో దాయాదిని మట్టికరిపించింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత అండర్ -19 జట్టు.. 49.5 ఓవర్లలో 252 పరుగులకే ఆలౌట్ అయింది. పాక్ బౌలర్లు కట్టడిచేసినా వేదాంత్ త్రివేది (98 బంతుల్లో 68, 2 ఫోర్లు, 1 సిక్స్), కన్షిక్ చౌహాన్ (35) భారత్‌ను ఆదుకున్నారు. ఛేదనలో పాకిస్థాన్.. లక్ష్యాన్ని 33.3 ఓవర్లలోనే ఛేదిస్తేనే సెమీస్‌కు అర్హత సాధించే అవకాశం ఉండగా భారత బౌలర్లు కట్టడిచేయడంతో ఆ జట్టు సెమీస్ ఛాన్స్‌తో పాటు మ్యాచ్‌నూ కోల్పోయింది. 31 ఓవర్లకు 151/3గా ఉన్న పాక్.. ఆ తర్వాత 40 పరుగులకే కుప్పకూలి (46.2 ఓవర్లలో 194 రన్స్‌కు ఆలౌట్) ఓటమిని మూటగట్టుకుంది. ఖిలాన్ పటేల్ (3/35), అయూశ్ మాత్రె (3/21) మెరిశారు. సెమీస్‌లో భారత్.. అఫ్ఘానిస్థాన్‌తో ఆడనుండగా ఇంగ్లండ్, ఆస్ట్రేలియాతో తలపడుతుంది.



# భారత్‌తో మ్యాచ్ ఆడం

## తేల్చి చెప్పిన పాక్

కరాచీ : బంగ్లాదేశ్‌ను టీ20 ప్రపంచకప్ నుంచి బహిష్కరించినందుకు నిరసనగా టోర్నీ నుంచి బాయ్‌కాట్ చేస్తామని బెదిరింపులకు దిగిన పాకిస్థాన్.. అంత సాహసం చేయనప్పటికీ ఐసీసీకి మాత్రం ఝలక్ ఇచ్చింది. గ్రూప్ దశలో భారత్‌తో ఫిబ్రవరి 15న జరగాల్సిన తమ మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్టు తెలిపింది. ఈ మేరకు పాకిస్థాన్ ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో 'ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో ఆడేందుకు పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. కానీ ఈనెల 15న భారత్‌తో జరగాల్సిన మ్యాచ్‌కు మాత్రం మా జట్టు బరిలోకి దిగదు' అని పేర్కొంది. టోర్నీలో అత్యంత ఆకర్షణ ఉన్న మ్యాచ్‌ల్లో ఒకటైన దాయాదుల పోరు జరుగకపోవడం ఆర్థికపరంగా బ్రాడ్‌కాస్టర్లతో పాటు ఐసీసీకి భారీ ఎదురుదెబ్బే! అయితే గ్రూప్ దశలో టీమ్‌ఇండియాతో మ్యాచ్‌ను బహిష్కరించిన పాక్.. నాకౌట్ దశలో ఎదుర్కోవాల్సి వస్తే ఏం చేస్తుందన్నదానిపై మాత్రం స్పష్టత లేదు. పాక్ గనుక ఇదే నిర్ణయంపై కట్టుబడి ఉంటే భారత్.. కొలంబో వెళ్లాల్సిన అవసరం ఉండకపోగా అదనంగా మ్యాచ్ ఆడకుండానే పాయింట్లు కూడా జమ అవుతాయి.



# దేవికకు టైటిల్..

## థాయ్‌లాండ్ మాస్టర్స్ కైవసం

బ్యాంకాక్ : యువ భారత షట్లర్ దేవిక షగ్ బీడబ్ల్యూఎఫ్ థాయ్‌లాండ్ మాస్టర్స్ 300 టోర్నీలో సంచలన ప్రదర్శనతో సత్తాచాటింది. ఈ 20 ఏండ్ల హర్యానా అమ్మాయి మహిళల సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఫైనల్‌లో దేవిక.. 21-8, 6-3తో మలేషియా షట్లర్ గోజిన్ వీపై గెలిచి తన కెరీర్‌లో తొలిసారి బీడబ్ల్యూఎఫ్ 300 టైటిల్‌ను గెలుచుకుంది. తద్వారా గతంలో ఈ ఘనత సాధించిన పీవీ సింధు, సైనా నెహ్వాల్ తర్వాత మూడో స్థానంలో నిలిచింది. తొలి గేమ్‌లోనే దేవిక జోరు ముందు తేలిపోయిన మలేషియా అమ్మాయి.. రెండే గేమ్ ఆరంభంలోనే గాయం కారణంగా ఆట నుంచి తప్పుకుంది.

# ఢిల్లీదే మూడో స్థానం

వడోదర : మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో ఆఖరిదాకా ఉత్కంఠ రేపిన మూడో స్థానాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ దక్కించుకుంది. ఆదివారం ఇక్కడ యూపీ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ.. 5 వికెట్ల తేడాతో గెలిచి నాకౌట్‌కు అర్హత సాధించింది. స్వల్ప ఛేదనలో క్యాపిటల్స్ తడబడినా మధ్య ఓవర్లలో లారా వోల్వార్ట్ (47) ఆఖర్లో కెప్టెన్ జెమీమా రోడ్రిగ్స్ (18 బంతుల్లో 34లి, 5 ఫోర్లు) సంయమనంతో ఆడి ఆ జట్టును విజయతీరాలకు చేర్చారు. లక్ష్యాన్ని ఢిల్లీ 18.4 ఓవర్లలో పూర్తిచేసింది. మొదట బ్యాటింగ్ చేసిన యూపీ.. 20 ఓవర్లకు 122/8కే పరిమితమైంది. దీప్తి శర్మ (24) టాప్ స్కోరర్ కాగా ఆల్‌రౌండర్ శిఖా పాండే (23లి) ఫర్వాలేదనిపించింది. ఢిల్లీ విజయంతో వారియర్స్‌తో పాటు డిఫెండింగ్ చాంపియన్ ముంబై ఇండియన్స్ కూడా లీగ్ దశలోనే ఇంటిబాట పట్టాయి. మంగళవారం జరుగబోయే ఎలిమినేటర్‌లో ఢిల్లీ.. గుజరాత్‌ను ఢీకొననుంది.



# కింగ్ కార్లోస్.. తొలిసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ కైవసం



## ఫైనల్లో జొకోవిచ్‌పై అద్భుత విజయం... పిన్న వయసులో కెరీర్‌స్లామ్ పూర్తి

మెల్‌బోర్న్ : స్పెయిన్ నయాబుల్ కార్లోస్ అల్కరాజ్ కొత్త చరిత్ర లిఖించాడు. టెన్నిస్‌పై తనదైన ముద్రవేస్తూ సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో దుమ్మురేపాడు. కెరీర్‌లో తనను ఊరిస్తున్న ఆస్ట్రేలియన్ టైటిల్‌ను మొదటిసారి సగర్వంగా ముద్దాడాడు. ప్రియమైన ప్రత్యర్థి సెర్బియా టెన్నిస్ దిగ్గజం నోవాక్ జొకోవిచ్‌పై అద్భుత విజయం సాధించాడు. ఆదివారం కిక్కిరిసిన వేలాది మంది అభిమానుల సమక్షంలో జరిగిన టైటిల్ పోరులో అల్కరాజ్ 2-6, 6-2, 6-3, 7-5తో జొకోవిచ్‌ను మట్టికరిపించాడు. ఈ క్రమంలో పిన్న వయసు(22 ఏండ్ల 272 రోజులు)లో కెరీర్ స్లామ్ పూర్తి చేసుకున్న ప్లేయర్‌గా అల్కరాజ్ అరుదైన ఘనత సొంతం చేసుకున్నాడు. ఇప్పటి వరకు ఏడు గ్రాండ్‌స్లామ్ టోర్నీలు కైవసం చేసుకున్న అల్కరాజ్..మరోమారు జొకోవిచ్ రికార్డు టైటిల్స్‌పై నీళ్లు గుమ్మరించాడు. రికార్డు స్థాయిలో 10 సార్లు ఆస్ట్రేలియన్ ఓపెన్ గెలిచిన 38 ఏండ్ల జొకోవిచ్.. 25 టైటిల్ కోసం చకోర పక్షిలా ఎదురుచూస్తూనే ఉన్నాడు.

ఈసారైనా మార్గరెట్ కోర్టు(24) రికార్డును అధిగమిద్దామనుకున్న జొకో ఆశలను అల్కరాజ్ వమ్ముచేశాడు. మ్యాచ్ విషయానికొస్తే అల్కరాజ్, జొకోవిచ్ మధ్య తుది పోరు అభిమానులను అలరించింది. ఓపెన్ ఎరాలో తనదైన ముద్రవేసిన అనుభవజ్ఞుడైన జొకోవిచ్ ఓవైపు అయితే మరోమారు 22 ఏండ్ల వయసులో సంచనాలు సృష్టిస్తున్న కార్లోస్ మరోవైపు సై అంటే సై అన్నట్లు పోటీపడ్డారు. సెమీఫైనల్లో ఇటలీ యువ సంచలనం జానిక్ సిన్నర్ ఓడించిన జోష్‌లో ఫైనల్లోకి అడుగుపెట్టిన జొకో..అదే ఊపులో తొలి సెట్‌ను 6-2తో కైవసం చేసుకున్నాడు. అల్కరాజ్ కోర్టులో కుదురుకోకముందే తనదైన శైలిలో తొలి సెట్ గెలిచి శుభారంభం చేశాడు. అయితే ఎప్పటిలాగే ప్రత్యర్థికి తొలి సెట్ కోల్పోయి అద్భుతంగా పుంజుకునే అల్కరాజ్ వరుసగా మూడు సెట్లలో జొకోవిచ్‌కు దీటైన పోటీనిస్తూ ముందుకు సాగాడు. మ్యాచ్‌లో టాప్‌సీడ్ అల్కరాజ్ 9 ఏస్‌లు సంధిస్తే..జొకోవిచ్ నాల్గింటికి పరిమితమయ్యాడు.



16 బ్రేక్ పాయింట్లలో అల్కరాజ్ ఐదింటిని కైవసం చేసుకుంటే జొకో ఆరింటిలో రెండింటితో సరిపెట్టుకున్నాడు. సెట్ సెట్‌కు తన ఆధిక్యాన్ని పెంచుకుంటూ పోయిన అల్కరాజ్ 21 గేములు గెలిస్తే..జొకో 16 ఖాతాలో వేసుకున్నాడు. తొలి సెట్‌ను అలవోకగా దక్కించుకున్న జొకోవిచ్ రెండో సెట్ నుంచి పట్టుతప్పాడు. రెండో సెట్‌లో 1-1తో ఉన్న సమయంలో జొకో కొట్టిన షాట్లు అల్కరాజ్‌ను అడ్డుకోలేకపోయాయి. ఇదే అదనుగా ఐదింటిలో నాలుగు కైవసం చేసుకుని పోటీలోకి వచ్చాడు. మూడో సెట్ నుంచి అల్కరాజ్ మళ్లీ వెనుదిరిగి చూసుకోలేదు. అదే జోష్‌తో 6-3తో మూడో సెట్ గెలిచిన ఈ యువ సంచలనం..నాలుగో సెట్‌లో ఫోర్‌హ్యాండ్, బ్యాక్‌హ్యాండ్ షాట్లతో జొకోను కట్టడి చేయడంలో సఫలమయ్యాడు. ఏకాగ్రత కోల్పోకుండా జొకోపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శిస్తూ వరుసగా మూడో సెట్ గెలిచిన అల్కరాజ్ ఒక్కసారిగా కోర్టులో తనదైన శైలిలో పడుకుని అద్భుత విజయాన్ని ఆస్వాదించాడు. స్టాండ్స్‌లో ఉన్న తన అభిమాన ఆటగాడు రఫెల్ నాదల్‌కు అభివాదం చేస్తూ కోచింగ్ బృందంతో కలిసి అల్కరాజ్ గెలుపు సంబురాలు చేసుకున్నాడు.

# గెలుపోటములను సహజంగా తీసుకోవాలి





కరీంనగర్, జనతా న్యూస్: గెలుపోటములను క్రీడాకారులు సహజంగా తీసుకోవాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం బావుపేట గ్రామంలో వొల్లాల నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వొల్లాల చందు గౌడ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ విజేతలకు విన్నర్, రన్నర్ కప్పులతో పాటు నగదు బహుమతులను అందజేశారు. టోర్నమెంట్ ముగింపు వేడుకలకు వచ్చిన ఎమ్మెల్యేకు నిర్వాహకులు స్వాగతం పలికారు. అనంతరం టోర్నమెంట్‌లో గెలిచిన క్రీడాకారులకు మెడల్స్ అందించి, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ సాధించిన క్రీడాకారులకు మెమెంటోలు ప్రదానం చేశారు. విన్నర్ జట్టుకు రూ.25 వేల నగదు బహుమతి, రన్నర్ జట్టుకు రూ.15 వేల నగదు బహుమతులతో పాటు కప్పులు అందజేశారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ నెలరోజుల పాటు క్రీడాకారులకు ఎలాంటి లోటు లేకుండా టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏను రవీందర్ రెడ్డి, కరీంనగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెడ్డవేణి మధు, కొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత--మహేష్, మాజీ ఎంపీటీసీ కమల మనోహర్, బావుపేట ఉపసర్పంచ్ భూస కరుణాకర్, ఖాజీపూర్ ఉపసర్పంచ్ పంజాల రమేష్, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సురేష్ శేఖర్, టోర్నమెంట్ నిర్వాహకులు వొల్లాల నాగరాజు గౌడ్, నాయకులు తిరుపతి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



హుస్నాబాద్, జనత న్యూస్: వ్యాస పౌర్ణమిని పురస్కరించుకుని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుమ పూజ, చండీ హోమం నిర్వహించి, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఉత్కాల రేణుక కుటుంబ సభ్యులు రవి, అశ్విత ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ కార్యనిర్వాహణాధికారి పి. కిషన్ రావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య, లక్ష్మి, వడ్డేపల్లి శ్రీనివాస్, లావణ్య, కొంద్ర విజయ్ కుమార్, నిర్మల, కోడూరి శ్రీదేవి, రవీందర్, పచ్చిమట్ల రవీందర్ గౌడ్, సుమలతతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే ఆలయ అర్చకులు తాటికొండ పరమేశ్వర్ శర్మ, కొత్తకొండ దేవస్థానం అర్చకులు వినయ్ శర్మ, శ్రావణ్ శర్మ, శశాంక్ శర్మ, ఆలయ సిబ్బంది నీల కుమారస్వామి, పున్న హనుమంతు, గీకూరు రమేష్, వీర రాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం వితరణ



జనత న్యూస్ బెజ్జంకి: మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన కొమ్ము ఎల్లయ్య ఇటీవల మరణించగా అతని కుటుంబాన్ని ఆదివారం 9వ వార్డు సభ్యులు మరియు బిజెపి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర క్రాంతి కుమార్ గౌడ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పించి 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ బుర్ర మల్లేశం గౌడ్, బూత్ అధ్యక్షులు జంగిటి వెంకటరెడ్డి, నాయకులు జక్కం రవి, గ్రామ గల్ఫ్ సేవా సమితి సభ్యులు బర్ల రాజలింగు, కొరివి నరసయ్య, కొరివి కనకయ్య, కొరివి చంద్రమౌళి, చామంతుల నారాయణ, బర్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ నీదా.. నాదా..

## 'పొన్నం' జోరు.. 'వొడితెల' పోరు

## - హస్తం హవానా.. ? కారు షికారా..?

## - మున్సిపల్ ఎన్నికల్లో పైచేయి ఎవరిదో..!



హుస్నాబాద్,జనత న్యూస్: హుస్నాబాద్.. ఇప్పుడు ఈ పేరు రాష్ట్రవ్యాప్తంగా మారుమోగుతోంది. 2011వరకు మేజర్ పంచాయతీగా ఉన్న హుస్నాబాద్ మున్సిపాలిటీగా ఆవిర్భవించింది. అప్పటినుంచి ఇక్కడ గులాబీదళమే ఏకఛత్రాధిపత్యం సాగించింది. అప్పటి ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌బాబు సారథ్యంలో రెండుసార్లు మున్సిపల్ పీఠాన్ని టీఆర్ఎస్ (బీఆర్ఎస్) గెలుచుకుంది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ నుంచి బీసీ సామాజికవర్గానికి చెందిన పొన్నం ప్రభాకర్ గెలిచి.. మంత్రిగానూ కొనసాగుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకొచ్చిన తర్వాత జరుగుతున్న ఎన్నికలు కావడం.. ఎలాగైనా గెలిచి తీరాలన్న పట్టుదలతో మంత్రి పొన్నం ఉండడం.. మరోవైపు ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ స్థానాన్ని చేజారిపోనియొద్దని అటు వొడితెల సతీష్‌బాబు గట్టిగానే ప్రయత్నం చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలై.. నామినేషన్ల పర్వం ముగిసిన నేపథ్యంలో అటు పొన్నం.. ఇటు సతీశ్‌బాబు ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నారు.

### గెలుపుపై మంత్రి పొన్నం ధీమా

ఎన్నికలు వస్తున్నాయంటే రాజకీయ నాయకులు రాజకీయ ప్రకటనలు చేయడం సర్వసాధారణం. ఇందులో భాగంగానే ఈ ఎన్నికలను దృష్టిలో ఉంచుకున్న మంత్రి పొన్నం.. హుస్నాబాద్‌ను తిరిగి కరీంనగర్ జిల్లాలో కలిపేస్తామంటూ ప్రకటన చేశారు. ఆయన చేసిన ఆ ప్రకటన స్థానికంగా పెద్ద ఎత్తున చర్చకు దారితీస్తోంది. మరోవైపు నియోజకవర్గకేంద్రంలోనూ వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. శాతవాహన యూనివర్సిటీ నుంచి ఇంజినీరింగ్ కళాశాల మంజూరు చేయించారు. అలాగే 250 పడకల ఆసుపత్రి నిర్మాణానికి నిధులు విడుదల చేయించారు. పట్టణ సుందరీకరణతోపాటు ఎల్లమ్మ చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. అలాగే దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల భూసేకరణకు నిధులు కేటాయించారు. బీఆర్ఎస్‌లో బలంగా ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులను తనవైపు తిప్పుకుంటున్నారు. ఇది కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి దోహదపడే అవకాశాలున్నాయని స్థానికంగా చర్చ నడుస్తోంది.



### తమదే గెలుపు అంటున్న వొడితెల

మెట్టప్రాంతమైన హుస్నాబాద్‌కు పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ కళ తెచ్చింది . పట్టణంలోని ఎల్లమ్మ చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దింది. అలాగే పట్టణంలో డ్రైనేజీలు, సీసీ రోడ్లు నిర్మించింది. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దింది. మున్సిపల్ కార్యాలయంతోపాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించింది మేమే అని గులాబీ శిబిరం చెప్పుకుంటుంది. అలాగే గత పది ఏండ్లలో బీఆర్ఎస్ క్రమంగా బలమైన క్యాడర్‌ను సంపాదించుకుని తిరుగులేని శక్తిగా ఎదిగింది. తమ హయాంలో చేసిన అభివృద్ధి పనులను చూసి ఓటేయాలని ప్రజల వద్దకు వెళ్తున్నారు సతీశ్‌బాబు. తాము చేసిన అభివృద్ధితోపాటు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారు. ప్రజల నుంచి స్పందన వస్తుండడంతో గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు.

### గెలుపెవరిదో..

అటు పొన్నం.. ఇటు సతీశ్‌బాబు ఎవరికి వారు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నా.. లోలోపల ఓటమి భయం వెంటాడుతోంది. ఒకప్పుడు బీఆర్ఎస్‌కు కంచుకోటగా ఉన్న ఈ ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలతో పార్టీ క్యాడర్‌లో కాస్త నిరాశ కనిపిస్తోంది. బలమైన క్యాడర్ కూడా ఒక్కొక్కరుగా పార్టీని వీడుతుండడం ఆ పార్టీకి నష్టం కలిగించే అంశాలుగా చెప్పవచ్చు. మొన్నటివరకు బలమైన నాయకులుగా కనిపించిన వారు కాంగ్రెస్ వైపు దృష్టి సారిస్తుండడంతో ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిని వరిస్తుందో చూడాలని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# సిట్ నోటీసులు కక్ష సాధింపే

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మని దగ్ధం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు.



జనత న్యూస్ బెజ్జంకి :మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను సిట్ విచారణ కు పిలిచినందుకు నిరసనగా ఆదివారం భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేసి, సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మని దగ్ధం చేశారు. బొగ్గు కుంభకోణం, జల దోపిడి పై బీఆర్ఎస్ చేస్తున్న పోరాటాన్ని తట్టుకోలేకే కుట్రలు పన్నుతూ, తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ పై రేవంత్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం తగదని, కెసిఆర్ ఇంటికి నోటీసులు అంటించి అవమానిస్తున్నారు అని రాష్ట్రంలో ఉన్నది సర్కారు కాదని, సర్కస్ నడిపిస్తున్నారని, కేసీఆర్ పై సిట్ విచారణ పేరిట రాక్షస ఆనందం పొందుతున్నాడని బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నామని,రెండేండ్ల తర్వాత వచ్చేది కేసీఆర్ ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బొల్లం శ్రీధర్ పెద్దన్న, తాల్లపెల్లిభీమయ్య, బిగుళ్ళ మోహన్,నాయకులు చింతకింది శ్రీనివాస్ గుప్తా,కనగండ్ల తిరుపతి,బోయినపల్లి శ్రీనివాస్ రావు, నరేష్ పటేలు,దుంబల రాజా మహేందర్ రెడ్డి,ఎల శేఖర్ బాబు, ముక్కిస తిరుపతి రెడ్డి, చిలకల తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ మహేష్, హరీష్, కవ్వంపల్లి శ్రీనివాస్,బండిపెల్లి రమేష్,లింగాల వెంకటేష్, రామంచ పరశురాం, గణపురం తిరుపతి, పొట్లపల్లి శివ, ఎలుక దేవయ్య, బోడబట్ల తిరుపతి, నరసింహారెడ్డి, రాం రెడ్డి, కిష్టయ్య,దేవరాజు, తిరుపతి శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జంకి లో హెల్త్ క్యాంప్ విజయవంతం



జనత న్యూస్ బెజ్జంకి: మండల కేంద్రంలో ఆదివారం 8వ వార్డు సభ్యులు లింగాల శ్రీనివాస్ చొరవతో కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి, విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు బిపి, షుగర్, కంటి, గుండె, మొదలగు పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేశారని వార్డు సభ్యులు శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్ కొండ్ల ప్రకాష్ కు మరియు హాస్పటల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెజ్జంకి గ్రామ సర్పంచ్ బొల్లం శ్రీధర్ ( పెద్దన్న), విశిష్ట అతిథులుగా మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్ యాదవ్, గ్రామ ఉపసర్పంచ్ ధూమాల మహేష్, వార్డు సభ్యులు బోనగిరి సాయి సింధుజ, బోనగం రమేష్ గౌడ్, ఎలిగే సతీష్, బండి వేణు, లోని నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

# మొదలుకానున్న ఉల్లంపల్లి తారు రోడ్డు పనులు

చిగురుమామిడి, జనత న్యూస్: ఉల్లంపల్లి నుంచి సుందరగిరి వరకు తారు రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దశాబ్దాలుగా గ్రామస్తులను ఇబ్బంది పెట్టిన రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుం ది. రోడ్డు పనులకు అవసరమైన మెటీరియల్‌ను ఇప్పటికే మార్గమధ్యంలో నిల్వ చేయడంతో త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. ఇప్పటి వరకు వర్షాకాలంలో బురద, వేసవిలో దుమ్ము కారణంగా ప్రజలు, విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తారు రోడ్డు ఏర్పాటుతో రాకపోకలు సులభమవుతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి చొరవ చూపిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి గ్రామ సర్పంచ్ అలువాల శంకర్ గారు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ కానవేణి జితేందర్ , వార్డు సభ్యులు కొత్త మధు , కానవేణి మల్లయ్య, సుధగోని దినేష్, నాంపల్లి తిరుపతి, కానవేణి ఓదయ్య, చీమూర్తి నర్సయ్య, సుదగోని రామచంద్రం, కొండ జగన్, ఇట్టబోయిన, కొలిపాక భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిని చూసి ఓటేయండి..

### పట్టణ ప్రగతికే కాంగ్రెస్‌కు మద్దతు అవసరం



పెద్దపల్లి, జనతా న్యూస్: ప్రజాభీష్టం మేరకు నిజాయితీగా ప్రజాసేవ చేస్తూ పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన రెండేళ్ల పాలనలో రూ.40 కోట్లతో సీసీ రోడ్లు, మురికికాలువలు, మౌలిక వసతుల కల్పన పనులు పూర్తి చేశామని తెలిపారు. పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు ఆర్డీఓ కార్యాలయం ఆవరణలో పాత వాటర్ ట్యాంక్ స్థానంలో కొత్త వాటర్ ట్యాంక్, చందపల్లి డబుల్ బెడ్ రూమ్ ప్రాంతంలో మరో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. రూ.62.50 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించామని, అదనంగా మరో రూ.15 కోట్ల నిధులు మంజూరు చేయించామని తెలిపారు. మొత్తం రూ.77.50 కోట్లతో పెద్దపల్లి పట్టణ అభివృద్ధి పనులు చేపట్టామని వెల్లడించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆధునీకరణకు రూ.7.5 కోట్లు కేటాయించామని తెలిపారు. క్రీడల అభివృద్ధికి ప్రత్యేక చొరవగా వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఇండోర్ బ్యాడ్మింటన్ షటిల్ స్టేడియం ఏర్పాటుకు డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి రూ.2.5 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించామని చెప్పారు. రూ.80 కోట్లతో పెద్దపల్లి బైపాస్ రోడ్డు టెండర్లు పూర్తయ్యాయని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. బైపాస్ నిర్మాణానికి మరో రూ.70 కోట్లు అవసరమని, నిధులు మంజూరు చేయిస్తామని చెప్పారు.

ప్రభుత్వ ఆసుపత్రిని 50 నుంచి 100 పడకలకు విస్తరించి ఆధునీకరణ చేపట్టామని, ఎంఆర్ఐ, సిటీ స్కాన్ సౌకర్యాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. బస్ డిపో కోసం 4 ఎకరాల 32 గుంటల భూమిని కేటాయించి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రాఘవాపూర్‌లో కోర్టు భవనానికి 10 ఎకరాలు కేటాయించి రూ.80 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. పట్టణ శివారు ప్రాంతాల అభివృద్ధికీ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా, పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 36 వార్డులకు గాను 33 వార్డుల కాంగ్రెస్ అభ్యర్థులను ఎమ్మెల్యే ప్రకటించారు. అనంతరం రంగంపల్లి 10వ వార్డు మాజీ కౌన్సిలర్ గాదె మాధవి కాంగ్రెస్ పార్టీలో చేరగా, పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అభివృద్ధి కొనసాగాలంటే అధికార పార్టీ అభ్యర్థులనే కౌన్సిలర్లుగా గెలిపించాలని, అభివృద్ధిని చూసి ఓటేయాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్ అభ్యర్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశాయిపేటలో ఉచిత వైద్య శిబిరం: 200 మందికి పరీక్షలు



చొప్పదండి (ఫిబ్రవరి 01), జనతా న్యూస్: చొప్పదండి మండలం దేశాయిపేట గ్రామంలో వజ్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం భారీ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మాజీ సర్పంచ్, బీజేపీ నాయకుడు గుంట రవి పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. ప్రముఖ ఛాతి వ్యాధి నిపుణులు డాక్టర్ సుమన్ కుమార్, డాక్టర్ నల్ల దిలీప్ సుమారు 200 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఛాతి, శ్వాస సంబంధిత సమస్యలు, జ్వరం, కీళ్ల నొప్పులు, రక్తపోటు, మధుమేహం వంటి రుగ్మతలతో బాధపడుతున్న వారికి తగిన చికిత్స అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

### జనరిక్ మందులు వినియోగించాలి: గుంట రవి

ఈ సందర్భంగా గుంట రవి మాట్లాడుతూ, చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) ఆధ్వర్యంలో నడుస్తున్న జనరిక్ మెడికల్ షాపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అందించే జనరిక్ మందులు మార్కెట్ ధరలో కేవలం 10 నుంచి 25 శాతం ధరకే లభిస్తున్నాయని తెలిపారు. రైతు సహకార సంఘం ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఈ మందులను అందిస్తోందని, ఖరీదైన మందుల వైపు వెళ్లకుండా తక్కువ ధరకే నాణ్యమైన మందులు లభించే జనరిక్ షాపులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్లకొండ తిరుమల--కొమురయ్య, సింగిరెడ్డి అశోక్ రెడ్డి, పెరుమాండ్ల రవీందర్, కొలిపాక మల్లేశం, వెల్మ హన్మంతరెడ్డి, చంటి బాబు, గంగస్వామి, వెల్మ లత, సుద్దాల రేణుక పాల్గొన్నారు.

# మతం పేరుతో విద్వేష పూరిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

### కరీంనగర్ సీపీ గౌస్ ఆలంపై అవమానకర వ్యాఖ్యలు

### కోరుట్లలో మైనార్టీ నాయకుల సమక్షంలో కోరుట్ల ఎస్సై కి ఫిర్యాదు

### తక్షణ చర్యలకు డిమాండ్



కోరుట్ల, జనతా న్యూస్: మత విద్వేషాలు రెచ్చగొట్టేలా విద్వేషపూరితంగా వ్యాఖ్యలు చేస్తూ ఉన్నత పోలీస్ ఐపీఎస్ అధికారిని మతం పేరుతో కించపరిచే వ్యాఖ్యలు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై తక్షణమే చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరుతూ కోరుట్ల పట్టణానికి చెందిన మైనార్టీ నాయకులు, సామాజిక కార్యకర్తలు, శాంతిభద్రతలను కోరుకునే బాధ్యతగల పౌరులు కోరుట్ల పోలీస్ స్టేషన్లో ఎస్సై చిరంజీవి కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వ ఐపీఎస్ అధికారి గౌస్ ఆలంను ఉద్దేశించి కులం పేరుతో ప్రజా సమక్షంలో చేసిన వ్యాఖ్యలు ఒక మతాన్ని అవమానకరంగా కించపరిచే విధంగా ఉన్నాయని ఆరోపించారు ఇలాంటి వ్యాఖ్యలతో రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని ఇలాంటి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, ఒక ఉన్నత పోలీస్ అధికారిని మాత్రమే కాకుండా మిగతా విధుల్లో ఉన్న పోలీసు అధికారులపై దూకుడుగా ప్రవర్తిస్తూ అసభ్య పదజాలం తో దూషిస్తూ సవాళ్లు విసరడం స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు ఇలాంటి వ్యాఖ్యలు భారత రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వం మత స్వేచ్ఛ సూత్రాలకు విరుద్ధమని సమాజంలో మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య శాంతిభద్రతలకు తీవ్ర భంగం కలిగించే ప్రమాదం ఉందని ఫిర్యాదుదారులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధి హోదాలో ఉన్న వ్యక్తి ఈ స్థాయిలో బాధ్యతారహితంగా వ్యవహరించడం అత్యంత ఖండనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిరోధించాలంటే, మత విద్వేషాలు రెచ్చగొట్టి శాంతి భద్రతలకు ఆటంకం కలిగించిన నేరాల కింద హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై తక్షణమే పలు కేసులు నమోదు చేసి, సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు ఇది కేవలం వ్యక్తిగత అంశం కాదని, సమాజ శాంతి శాసన పాలనకు సంబంధించిన అత్యంత సున్నితమైన విషయమని మైనార్టీ నాయకులు అన్నారు ఈ ఫిర్యాదును అత్యవసరంగా పరిగణించి న్యాయసమ్మత చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేస్తూ అలా జరగకపోతే, న్యాయం కోసం ప్రజల సమక్షంలో పోరాడుతూ ఉన్నత పోలీస్ అధికారులను,మానవ హక్కుల కమిషన్‌ను,న్యాయస్థానాలను ఆశ్రయించాల్సి వస్తుందని వారన్నారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అన్వర్ సిద్ధికి, ముజీబుర్ రహమాన్,సుజాయిత్ అలీ,ముక్రం బైగ్,జమీల్,మౌలానా ముజాహిద్,ఆమెర్,తారీక్ హాఫీజ్ సజ్జాద్, అమెర్,సాజిద్, విఖస్,రఫీ, బషీరుద్దీన్, మొల్ల మసూద్,మాజీద్ అలీ, సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు నోటీసులు అంటే తెలంగాణ ప్రజలకే నోటీసులు ఇచ్చినట్లే



కరీంనగర్, జనతా న్యూస్: తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అంటే తెలంగాణ ప్రజలకే నోటీసులు ఇచ్చినట్టుగా భావిస్తామని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు పంపిన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు రాస్తారోకో చేపట్టి నోటీసుల పంపడాన్ని తీవ్రంగా ఖండించారు. రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలుగు సీరియల్‌లా రోజుకో నోటీసు, రోజుకొకరికి పంపుతూ కాలం వెల్లదీస్తూ పాలనను మర్చిపోయిందని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు అవినీతిలో కూరుకుపోయినప్పుడే విచారణలు, నోటీసుల పేరిట ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలకు తెరలేపుతాయని విమర్శించారు. జూబ్లీహిల్స్ ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికలు, ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికలు---ఇలా ఎన్నికలు వచ్చినప్పుడల్లా నోటీసులు పంపడం ద్వారా బీఆర్ఎస్ నాయకులను అప్రమత్తం కాకుండా చేయాలనే డైవర్షన్ రాజకీయాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలవాటు పడ్డాయని అన్నారు.

ఫోన్ ట్యాపింగ్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి లేదా మంత్రులకు సంబంధం లేదని, ప్రజా భద్రత దృష్ట్యా పోలీసు శాఖకు చెందిన అధికారులు మాత్రమే అలాంటి చర్యలు తీసుకుంటారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్‌లో అప్పటి ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేసిన అధికారులే ఉన్నారని, మొదటగా వారికే నోటీసులు పంపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు. కేసీఆర్‌పై కక్ష సాధింపు ధోరణితోనే నోటీసులు పంపుతూ విచారణల పేరుతో రోజుకో కార్యక్రమం చేపడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వాల అవినీతిని ఎప్పటికప్పుడు బయటకు తీస్తామని హెచ్చరించారు. దేశ ప్రధానే కేసీఆర్‌ను ఏమీ చేయలేకపోయారని, ఇక రేవంత్ రెడ్డి ఏం చేస్తారని ప్రశ్నించారు. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో జగన్ మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడును ఇబ్బంది పెట్టిన విధానాన్ని ప్రజలు ఎలా తిరస్కరించారో గుర్తు చేసుకొని అయినా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోవాలని అన్నారు. మూడు సంవత్సరాల తర్వాత జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కేవలం 9 సీట్లే వస్తాయని జోస్యం చెప్పారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మరింత బలంగా బయటకు వస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బీఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదేండ్ల బీఆర్ఎస్ పాలనలోనే కరీంనగర్ దశ తిరిగింది



కరీంనగర్, జనతా న్యూస్: నలభై--యాభై ఏళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో కరీంనగర్‌కు పట్టిన దరిద్రాన్ని పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తొలగించే ప్రయత్నం చేశామని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. నగరంలోని కట్ట రాంపూర్ పదవ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి సతీష్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజన్ వాసులు, పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ముందుగా స్థానిక పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భారీ ర్యాలీగా డివిజన్ కార్యాలయానికి చేరుకుని కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యాలయ ప్రారంభం అనంతరం గంగుల కమలాకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరీంనగర్‌కు అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఈ రెండేళ్ల పాలనలో కరీంనగర్‌కు రెండు రూపాయల నిధులు కూడా కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తీసుకురాలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిందని, వృద్ధులకు పెన్షన్, కళ్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయల నగదు, తులం బంగారం, ఆడబిడ్డలకు స్కూటీ వంటి హామీలను నెరవేర్చలేదని అన్నారు. ఈ రెండేళ్లలో అమలు చేయని సంక్షేమ పథకాలను మిగిలిన మూడేళ్లలో ఎలా అమలు చేస్తారో చెప్పాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. మూడు సంవత్సరాల తర్వాత బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, అప్పటికి కరీంనగర్ నగర అభివృద్ధిని తానే చేపడతానని తెలిపారు. పదవ డివిజన్‌ను దత్తత తీసుకుని సుందరంగా తీర్చిదిద్దుతామని, గతంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తుచేసుకోవాలని అన్నారు. పదవ డివిజన్ బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి సతీష్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నలువాల రవీందర్, ఉమాపతి, నాయకులు కర్ర సూర్యశేఖర్, పొన్నం రాజు, మర్రి సతీష్ బావన తదితరులు పాల్గొన్నారు. అనంతరం నగరంలోని 56వ డివిజన్ రూరల్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తాటిపెల్లి శ్రీవాణి--సుభాష్‌లతో కలిసి పార్టీ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కారు గుర్తుపై ఓటేసి తాటిపెల్లి శ్రీవాణి--సుభాష్‌లను భారీ మెజారిటీతో గెలిపించాలని డివిజన్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిట్టుమల్ల శ్రీనివాస్, నాయకులు చిదుర సురేష్, రామిడి శ్రీధర్, నగునూరి రాజేందర్, ఏవీ మల్లికార్జున, పెద్ది విద్యాసాగర్, పడకంటి శ్రీనివాస్, రామకృష్ణ, బొల్లం శ్రీనివాస్‌తో పాటు డివిజన్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యం: నరేందర్ రెడ్డి



కరీంనగర్, జనతా న్యూస్: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వి. నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం ఉదయం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో వాకర్స్‌తో కలిసి నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సమగ్ర అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా సాగుతోందని, అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు, సన్నబియ్యం పంపిణీ, రైతుబంధు, ఇందిరమ్మ ఇళ్లు, రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. అన్ని డివిజన్లలో కాంగ్రెస్ ఘన విజయం సాధించేలా ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని, ప్రజలకు అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తోందన్నారు. తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడం, విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించడం, వ్యవసాయ రంగంలో ఇతర రాష్ట్రాలకు దీటుగా అభివృద్ధి సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, వీఎన్ఆర్ ఫౌండేషన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తులకు ఈజీగా దర్శనం కోసం ప్రణాళికలు రూపొందించండి

**యాదగిరిగుట్ట ఆలయ, ఐఏఎస్ అధికారి ఈవో భవానీ శంకర్**



యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులు స్వామివారిని సులభంగా దర్శించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులకు యాదగిరిగుట్ట దేవస్థాన ఈవో, ఐఏఎస్ అధికారి భవానీ శంకర్ ఆదేశించారు. ఆదివారం యాదగిరిగుట్టపైన ఉచిత దర్శన క్యూలైన్లు, డార్మెటరీ హాల్, వ్రత మండపం, అన్నప్రసాద కేంద్రం, ప్రసాద విక్రయ కౌంటర్, తయారీ కేంద్రాలను క్షేత్రస్థాయిలో తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పించడానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. మిషనరీ ద్వారా ప్రసాదం తయారీ చేస్తున్న నేపథ్యంలో.. టెక్నికల్ పరంగా, సేఫ్టీ పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రసాదం కోసం భక్తులు ఎక్కువ టైం క్యూలైన్లలో వెయిట్ చేయకుండా తొందరగా టికెట్లు, ప్రసాదం ఇచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తులకు సదుపాయాలతో పాటు భద్రత కల్పించడమే ధ్యేయంగా ఆలయ అధికారులు, భద్రతా సిబ్బంది పని చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో దోర్బల భాస్కర్ శర్మ, ఏఈవో నవీన్, సూపరింటెండెంట్ సురేందర్ రెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలే మున్సిపల్ ఎన్నికల్లో గెలిపిస్తయ్

**ప్రభుత్వం విప్, డీసీసీ చీఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

యాదగిరిగుట్ట : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలనే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి చైర్మన్ పీఠంపై కూర్చోబెడతాయని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, డీసీసీ చీఫ్ బీర్ల అయిలయ్య తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థులతో కలిసి గడపగడపకు తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క కొత్త రేషన్ కార్డు, ఒక్క పక్కా ఇల్లు కూడా కట్టించలేని బీఆర్ఎస్ నాయకులకు మున్సిపల్ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కే లేదన్నారు. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి పేరుతో యాదగిరిగుట్ట పట్టణాన్ని ఆగం చేసిన బీఆర్ఎస్ నాయకులు.. ఏ మొఖం పెట్టుకుని ఓటు అడుగుతున్నారని మండిపడ్డారు. గత మున్సిపల్ ఎన్నికల్లో యాదగిరిగుట్ట ప్రజలు చీత్కరించినా దొడ్డి దారిలో మున్సిపల్ పీఠాన్ని దక్కించుకున్న నీచ చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని గుర్తుచేశారు. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి కోసం ప్రజల షాపులు, ఇండ్లు, భూములు గుంజుకుని రోడ్డున పడేసిన బీఆర్ఎస్ కు మున్సిపల్ ఎన్నికల్లో తగిన రీతిలో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల నుండే యాదగిరిగుట్టలో అభివృద్ధి తిరిగి మొదలైందని పేర్కొన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, సైదాపురం ఉప సర్పంచ్ దుంబాల వెంకట్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు బిక్షపతి, కాంగ్రెస్ అభ్యర్థులు కాటబత్తిని స్వప్న ఆంజనేయులు, అరుణ, మధు, మల్లేష్ యాదవ్, సరోజ హరీష్ తదితరులు ఉన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు కఠిన చర్యలు

కరీంనగర్, జనతా న్యూస్ : కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా పలు నిషేధాజ్ఞలు అమలులో ఉన్నాయని ఒక ప్రకటనలో వెల్లడించారు.

**అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు నిషేధం**

కమీషనరేట్ పరిధిలో సంబంధిత ఏసీపీ అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులు, ర్యాలీలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ముందస్తుగా అనుమతి తీసుకుంటే, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తగిన భద్రతా చర్యలు చేపడుతుందని తెలిపారు.

**మారణాయుధాలు, గుంపులుగా చేరడంపై ఆంక్షలు**

ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉన్న సమయంలో ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదన్నారు. రోడ్లు, ప్రజావసరాలకు ఉపయోగపడే ప్రదేశాల్లో గుంపులుగా చేరడం నిషేధమని తెలిపారు. అనుమతి పత్రాల్లో పేర్కొన్న ప్రాంతాలు తప్ప ఇతర చోట్ల మ్యూజిక్, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయరాదని ఆదేశించారు. ఈ ఉత్తర్వులు ఈ నెల 28 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ



నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**డ్రోన్లు, పారాగ్లైడర్ల వినియోగంపై నిషేధం**

భద్రతా కారణాల దృష్ట్యా కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో పారాగ్లైడర్లు, రిమోట్ కంట్రోల్ డ్రోన్లు, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఎయిర్ క్రాఫ్ట్‌ల వినియోగాన్ని నిషేధించినట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు కూడా ఈ నెల 28 వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. ఇటీవల వివాహాలు, ఇతర కార్యక్రమాల్లో ఈ పరికరాల వినియోగం పెరిగిన నేపథ్యంలో, ఉగ్రవాదులు లేదా అసాంఘిక శక్తులు దుర్వినియోగం చేసే అవకాశాలు ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. అవసరమైతే సంబంధిత పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఐపీసీ సెక్షన్ 188 ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై నిషేధం కొనసాగింపు**

సాధారణ ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను ఈ నెల 28 వరకు పొడిగించినట్లు తెలిపారు. మద్యం సేవించి రోడ్లపై, వీధుల్లో అసభ్య పదజాలంతో మాట్లాడడం, ఆగడాలకు పాల్పడటంపై పలు ఫిర్యాదులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రజల భద్రత, రక్షణ దృష్ట్యా ఈ చర్యలు అవసరమని, పరిస్థితుల్ని బట్టి కాలపరిమితి మరింత పొడిగించే అవకాశం ఉందన్నారు. నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై ఐపీసీ సెక్షన్ 188తో పాటు హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, ఫసలీ నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# పోలింగ్, కౌంటింగ్ ప్రశాంతంగా నిర్వహిస్తాం

కరీంనగర్, జనతా న్యూస్: పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను పోలీస్ బందోబస్తు మధ్య ప్రశాంతంగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకుంటామని కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికల నిర్వహణలో భాగంగా నగరంలోని ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ఆదివారం ప్రెసిడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రెసిడింగ్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్లు సంపత్, అమరేంద్రలు ఈ నెల 11న జరగనున్న పోలింగ్‌కు సంబంధించి పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు నిర్వహించాల్సిన విధులపై కూలంకషంగా వివరించారు. పోలింగ్ ముందు రోజు మెటీరియల్ స్వీకరణ, బ్యాలెట్ పేపర్ల తనిఖీ, నాలుగు సెట్ల ఓటర్ల జాబితా పరిశీలన వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు. పోలింగ్ రోజు మైక్రో అబ్జర్వర్లు, ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ తనిఖీ, సీలింగ్ విధానం, పోలింగ్ అనంతరం సీలింగ్ ప్రక్రియ, ఓటర్ల గుర్తింపు, బ్యాలెట్ పేపర్ అకౌంట్, పేపర్ సీల్ అకౌంట్, డాక్యుమెంట్ల పూరణ, పీఓ డైరీలు, డిక్లరేషన్లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలను కచ్చితంగా పాటిస్తూ పీఓలు, ఏపీఓలు, పోలింగ్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో నిర్లక్ష్యం తగదని, అవసరమైన మెటీరియల్, ఓటర్ల జాబితా, బ్యాలెట్ పేపర్ల



వివరాలను ముందుగానే తనిఖీ చేయాలని అన్నారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించి, మైక్రో అబ్జర్వర్లు, ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్‌ను నిబంధనల ప్రకారం సీల్ చేయాలని తెలిపారు. ఓటర్లకు ఎన్నికల సంఘం సూచించిన 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒక ఒరిజినల్ గుర్తింపు కార్డు ఆధారంగా మాత్రమే ఓటు అనుమతించాలని, ఇంకు అప్లై చేసిన తర్వాతే బ్యాలెట్ పేపర్ ఇవ్వాలని సూచించారు. ఏ పోలింగ్ స్టేషన్‌లోనూ ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. ఈ శిక్షణలో డిప్యూటీ కమిషనర్ ఖాదర్ మొహియుద్దీన్, మాస్టర్ ట్రైనర్లు అమరేంద్ర, సంపత్, పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

# దేదీప్యమానంగా నారసింహుడి 'దివ్యవిమాన రథోత్సవం'

**ఉదయం గరుడ వాహనంపై విహరించిన లక్ష్మీసమేత నృసింహుడు**

**నేడు చక్రతీర్థం, పూర్ణాహుతి**

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట ఆలయానికి అనుబంధ క్షేత్రమైన పాతగుట్ట(పూర్వగిరి) శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవరోజైన ఆదివారం రాత్రి దివ్యవిమాన రథోత్సవాన్ని ఆలయ ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, సురేంద్రాచార్యుల అర్చకత్వంలో అర్చక బృందం కనులపండువగా నిర్వహించారు. మొదట రకరకాల పూలు, ప్రత్యేక లైట్లతో రథాన్ని దివ్యమనోహరంగా అలంకరించడంతో.. దేదీప్యమానంగా వెలుగొందుతున్న రథంలో కల్యాణమూర్తులను అధిష్టింపజేసి రథాంగ హోమం పూజలను చేపట్టారు. శనివారం రాత్రి ఆండాళ్ అమ్మవారిని పెండ్లాడిన నారసింహుడిని.. ఆదివారం దివ్యమనో హరంగా ముస్తాబు చేసి దివ్యరథంలో అధిష్టింపజేసి రాత్రి ఆలయ తిరువీధుల్లో ఊరేగించి భక్తులను తన్మయపరి చారు. వేదపారాయణాలు, అర్చకుల మంత్రోచ్చారణలు, సన్నాయి మేళాలు, మంగళ వాయిద్యాల హోరులో రథోత్సవ ఘట్టం అంగరంగ వైభవంగా సాగింది. లోకకల్యాణం కోసం అమ్మవారిని పెండ్లాడిన నృసింహుడి జంటను చూడటానికి స్థానికులు, భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడంతో పాతగుట్ట ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. రాత్రి 8 గంటలకు మొదలైన రథోత్సవ మహాఘట్టం దాదాపుగా రెండు గంటల పాటు సాగింది. రథోత్సవ ఊరేగింపులో యువకులు తమదైన శైలిలో నృత్యాలు, డ్యాన్సులు చేస్తూ ఎంజాయ్ చేశారు. మహిళల కోలాట నృత్యం రథోత్సవ తంతులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రథోత్స ఘట్టాన్ని వీక్షించడానికి వచ్చిన భక్తులు చేసిన "యాదగిరివాసా



గోవిందా...యాదాద్రీశా గోవిందా" అనే నామస్మరణతో ఆలయ తిరువీధులు పిక్కటిల్లాయి. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో.. రథోత్సవ మహాఘట్టం ప్రశాంతంగా ముగిసింది. అంతకుముందు ఉదయం గరుడ వాహన సేవను ఆలయ అర్చకులు నయనానందకరంగా జరిపించారు. శనివారం రాత్రి ఆండాళ్ అమ్మవారిని వివాహమాడిన నారసింహుడు ఆదివారం ఉదయం గరుడ వాహనంపై ఆలయ తిరువీ ధుల్లో విహరించారు. నూతన దంపతులైన లక్ష్మీనృసిం హులను దర్శించుకున్న భక్తులు పరవశులయ్యారు.

**ఇయ్యాల చక్రతీర్థం, పూర్ణాహుతి**

బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం చక్రతీర్థం నిర్వహించనున్నారు. ఉదయం పూర్ణాహుతి జరిపిన అనంతరం మధ్యాహ్నం చక్రతీర్థ ఉత్సవాన్ని నిర్వహించనున్నారు. సాయంత్రం దేవతా ఉద్వాసన, పుష్పయాగం, డోలారోహణ వేడుకలను జరపనున్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com